# నల్లగొండ ప్రభాత వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 28, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




- గట్టి పోలీసు బందోబస్తు
- కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు
- జిల్లాలో 2490 వినాయక విగ్రహాల నిమజ్జనం



# వెళ్లి రావయ్యా ఓ బొజ్జ గణపయ్యా..!

## శోభాయమానంగా గణేష్ నిమజ్జనం





## ఘనంగా గణనాథుల నిమజ్జనం



- పలు ప్రాంతాల్లో కోలాహలం
- దద్దరిల్లిన డిజె, పాటల మోత
- నల్లగొండలో శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పీ
- రూ.36లక్షలకు లడ్డూను దక్కించుకున్న దళిత సంఘాల నేత పెరిక కరణ్ జయరాజు




లోపలపేజీలో...

**ప్రభాతవార్త సూర్యాపేట :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నవరాత్రులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నెల 18న వినాయచవితి పర్వదినాన్ని జరుపుకొని వేడుకలు ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతల సహకారం తో అన్నదానాలకు కూడా చేపట్టారు. నిత్యం వినాయక మండపాల వద్ద చేపట్టిన సాంస్కబ్ళుతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

చేపట్టిన పనులు నిర్విఘ్నం గా పూర్తి కావాలని విఘ్నేశ్వరుడికి తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించి బుధవారం వినాయకుడి ప్రతిమలను గంగ ఒడిలోకి చేర్చారు. వాహనాలపై వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి గ్రామవీధుల గుండా భారీ ఊరేగింపులు నిర్వహిస్తూ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ నీళ్లలోకి వినాయకుడి ప్రతిమలను వదిలారు.

## యూటర్న్ పరిణామాలతో.. మారుతున్న రాజకీయ సమీకరణాలు

**ఉత్కంఠకు మరింత తెర లేపుతున్న అభ్యర్థుల భవితవ్యం**



**గుండాల ప్రభాతవార్త :** రానున్న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలవడ నున్న తరుణంలో జిల్లాలో యూటర్న్ రాజకీయాలు తీవ్ర గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఇటీవల భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి కేసీఆర్ సారధ్యంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలా ఉంటే సోమవారం సాయంత్రం తిరిగి కుంభం అనిల్‌కుమార్ రెడి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో తన అనుచర వర్గంతో తిరిగి సొంతం గూటికి చేరడంతో యాదాద్రి జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారి వాతావరణం వేడెక్కినట్లు కనిపిస్తుంది. ప్రధానంగా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తున్న నేతల్లో రైల్లు పడగెడుతున్నాయి.

2లో...

## మిర్యాలగూడలో బంద్ ప్రశాంతం

- మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి
- సకలజనులు సంపూర్ణ మద్దతు.. భారీ ర్యాలీలు




2లో...

# మిర్యాలగూడలో బంద్ ప్రశాంతం

## మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలి

## సకలజనులు సంపూర్ణ మద్దతు.. భారీ ర్యాలీలు



**మిర్యాలగూడ క్రైం.సెప్టెంబర్ 27 ప్రభాతవార్త** : మిర్యాలగూడ జిల్లా ఏర్పాటే లక్ష్యంగా బుధవారం చేపట్టిన మిర్యాలగూడ పట్టణ బంద్ కార్యక్రమం సంపూర్ణంగా ప్రశాంతంగా జరిగింది. మిర్యాలగూడ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో జరిగిన బంద్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 6గంటల నుండి సాధ సమితి నాయకులు ప్రధాన వీధులగుండా తిరుగుతూ దుకాణాలను, వాణిజ్య సముదాయాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జిల్లాల విభజనలో మిర్యాలగూడకు అన్యాయం జరిగిందన్నారు. అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లా చేయాలని, పాలక పక్షాలు ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఏర్పాటు కోసమే అన్ని అర్హతలు, సహజవనరులు, రైల్వేమార్గం, జాతీయ రహదారులు, రైస్‌మిల్లులు,దర్మల్ విద్యుత్ కేంద్రం ఉన్నందున తక్షణమే జిల్లా చేయాలని పేర్కొన్నారు. మిర్యాలగూడలోని బస్టాండ్,హనుమాన్‌పేట, ఈదులగూడ, నల్లగొండ రోడ్డు వరకు ద్విచక్రవాహనాల ర్యాలీ, అటో ర్యాలీ నిర్వహించారు. జిల్లా సాధన సమితి న్యాయవాది జెఎసి అధ్వర్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.కోటిరెడ్డి అర్డీఓ చెన్నయ్యకు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు డాక్టర్ జాడి రాజు, మాలహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, బంజార ఉద్యోగుల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, మాద్గుల శ్రీనివాస్, రవినాయక్, నాగేశ్వర్‌రావు, బెజ్జం సాయి, సిద్దునాయక్, న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**బంద్‌ఉ పలు సంఘాల మద్దతు సంఘీభావం:**

మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో బుధవారం చేపట్టిన మిర్యాలగూడ పట్టణ బంద్ విజయవంతమైంది. బంద్‌కు పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, ఉద్యోగ సంఘాలు మద్దతు పలికాయి. ఈ కార్యక్రమంలో జయరాజు, జ్వాల వెంకటేశ్వర్లు, నగేష్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

**యోగా అద్వర్యంలో ర్యాలీ:**

మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరుతూ మిర్యాలగూడ యోగా సభ్యుల అధ్వర్యంలో అమరవీరుల స్థూపం నుండి రాజీవ్‌చౌక్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తి సంఘీభావం మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సభ్యులు పైడిమర్రి సురేష్, వెంకన్న, అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మక్లానాయక్, భీమ్లానాయక్, శంకర్‌నాయక్, ప్రతాప్‌నాయక్, గుడిపాటి కోటయ్యయాదవ్ తదిరతులు పాల్గొన్నారు.

**టిఎన్‌బి ఫౌండేషన్ అధ్వర్యంలో:**

మిర్యాలగూడ పట్టణంలో బుధవారం తిరునగరు నాగలక్ష్మిభార్గవ్ ఫౌండేషన్ అధ్వర్యంలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమానికి మద్దతుగా బంద్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఖాదర్, ఉదయ్‌భాస్కర్, అమృత సత్యం, షోయబ్, వినయ్, అశోక్, దుర్గారావు, గోవింద్‌రెడ్డి, రేపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాయవాదుల అధ్వర్యంలో:**

మిర్యాలగూడ బంద్‌కు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు బంద్‌లో భాగంగా మిర్యాలగూడ బార్‌అసోసియేషన్ అధ్వర్యంలో విధులను బహిష్కరించి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్ని వనరుల ఉన్న మిర్యాలగూడను జిల్లా చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ అర్డీఓ చెన్నయ్యకు స్థానిక ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్,పవన్‌కుమార్, ప్రసాద్,మల్లేష్, బట్టు వెంకట్‌యాదవ్, సైదులు, శ్రీదేవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**అటో యూనియన్ అధ్వర్యంలో:**

మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా సాధన సమితి అధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు అటో వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా 200ల అటోలతో భారీ ర్యాలీ నిర్వహించి బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పత్తిపాటి నవాబ్, సలీం, జహంగీర్, అంకిరెడ్డి, పాపయ్య, రాంబాబు, సమేలు, శాంతిబాబు, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి అధ్వర్యంలో:**

జిల్లా ఏర్పాటు ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. ప్రధాన వీధిలో ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించి పూర్తి మద్దతు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలోన టిడిపి జాతీయ క్రమశిక్షణ కమిటి సభ:ఉ్యలు బంటు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నసిరోద్దీన్‌బాబా, మచ్చ సైదులు, కాశయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# యూటర్న్ పరిణామాలతో.. మారుతున్న రాజకీయ సమీకరణాలు

మొదటి పేజీ తరువాయి

ప్రధానంగా ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున టికెట్ ఆశిస్తూ 17 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ నేతల స్క్రీనింగ్ కమిటీకి నియోజకవర్గం నుంచి రెండు పేర్ల చొప్పున కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిశీలన నిమిత్తం హస్తి నాకు పంపించారు. ఒక దశలో చెప్పాలంటే ప్రస్తుత పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య వైపే అగ్రనేతుల మొగ్గు చూపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలిసింది. సోమవారం సాయంత్రం కుంభం అనిల్ కుమార్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బాయ్ చెప్పి తిరిగి కాంగ్రెస్ చేరడంతో యాదాద్రి జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గాలపై తీవ్ర ప్రభావం చూపే వాతావరణ కొట్టొచ్చునట్లు కనిపిస్తుంది. కాగా సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉండే వారికి పోటీ చేసే అవకాశం కల్పించడం జరుగుతుందని పార్టీ అగ్రనేతలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో దాదాపుగా కాంగ్రెస్ పార్టీ ఆలేరు అభ్యర్థిగా బీర్ల ఐలయ్య వైపు మొగ్గు చూపినట్లు స్పష్టంగా అధికారికంగా వెల్లడి కాకపోయినప్పటికీ ఆయన అభ్యర్థిని క్షేత్రస్థాయిలోనే క్యాడర్‌కు సంకేతాలు అందుతున్నాయి. ఇది ఇలా ఉండగా అనిల్ కుమార్ రెడ్డి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేరుతున్న సందర్భంలో సమాచారం లేదని వార్తలు వెలుబడుతున్న తరుణంలో మరోసారి భువనగిరి జిల్లాఓ వర్గ విభేదాలు తలెత్తే ప్రమాదం సైతం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా భువనగిరి జిల్లాలో అనిల్ కుమార్ రెడ్డి పార్టీ మారిన తరుణంలో భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జనగామ, ఆలేరు, భువనగిరి, మునుగోడు అసెంబ్లీ స్థానాల్లో పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల వడపోతపై దృష్టి సారించి అధిష్టానానికి పేర్లను సిఫారసు చేసినట్లు తెలుస్తుంది. కాగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో రెండు అసెంబ్లీ స్థానాలు బీసీలకు కచ్చితంగా రిజర్వ్ చేయాల్సిందేనని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుండ బద్దలు కొట్టి వెల్లడించారు. ఇందులో ఆలేరు నియోజకవర్గంలో బీసీ అభ్యర్థికి అవకాశం కల్పిస్తే అందులో బీర్ల ఐలయ్యకే సముచిత స్థానం కల్పించాలని అగ్రనేతల వద్ద ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గట్టివాని వినిపించినట్లు సమాచారం. జనగామ, భువనగిరి అసెంబ్లీ స్థానాల్లో జనరల్ కేటగిరికి కేటాయించే ఆలోచనలు జరుగుతున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇద్దరు కలిసి సమిష్టిగా అభ్యర్థుల ప్రకటన చేయకపోతే మరో మారు అధికార పార్టీ అభ్యర్థులకు అనుకున్నత బలం కలిసి వచ్చే అవకాశాలు సైతం లేకపోలేదు. జిల్లాలో జరుగుతున్న యూటర్స్ రాజకీయ పరిణామాలలో భువనగిరి, జనగామ అసెంబ్లీ స్థానాలు బీసీల కేటాయిస్తే ఆలేరు నియోజకవర్గంలో జనరల్ కేటగిరికి కేటాయించే ఆలోచన సైతం లేకపోలేదని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు అభిప్రాయపడుతున్నారు. అభ్యర్థుల ప్రకటన వెలువడంతోపాటు పోటీ చేసే అభ్యర్థులు అందించే వరకు పోటీలో ఉండే అభ్యర్థులు ఎవరనేది ఇప్పట్లో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఇప్పటికే తానే అభ్యర్థి అని, పార్టీ పిలుపుమేరకు అనేక కార్యక్రామలు చేపట్టి కోట్లాది రూపాయలు దార పోస్తున్న అభ్యర్థులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలోని అగ్ర నేతల దృష్టంత ఆలేరు నియోజకవర్గంపైనే ఉన్నట్లు కనిపిస్తుంది. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమిష్టి నిర్ణయాలతో ఒక తాటిపైకి వచ్చి అభ్యర్థుల ప్రకటనతో పాఉట ముందుండి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తే తప్ప కార్యకర్తల్లో నెలకొన్న అపోహాలు ఇప్పట్లో తొలగిపోయే అవకాశాలు లేనట్లు కనిపిస్తుంది.

# ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ముట్టడించిన ఆశాలు



**నిడమనూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా బుధవారం ఆశా వర్కర్లు స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పలువురు ఆశా వర్కర్లు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, టిబి, సూ ్కటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదని, టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ. 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లయ్ చేయాలని, ప్రసూతి సెలవులపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు అనూష, ధనమ్మ, మంజుల, మంగమ్మ, మాధవి, సైదాబీ, మాధవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండాలక్ష్మణ్‌బాపు జయంతి



**నేరేడుచర్ల టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

నేరేడుచర్లలో ఆచార్యకొండా లక్ష్మణ్ బాపూజి 108వ జయంతిని పద్మశాలి సంఘం ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గ్రంధాలయ కమిటి చైర్మన్ గుర్రం మార్కెండేయ, జిల్లా ఉపాధ్యాక్షులు ముశం నరి ్సంహా, చెరుకుపల్లి నర్సింహా, రా ష్ట్ర మహిళా నాయకురాలు నక్క రమాదేవి, పద్మశాలి సంఘం అధ్యక్షులు పిల్లల మర్రి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి ఎరమాద యాదగిరి, పద్మశాలి సంఘం నాయకులు నక్క శ్రీను, నక్క గిరి, ఎరమాద శేఖర్, రావిరాల యుగేంధర్, ఉపేందర్, సత్యనారాయణ, సోమశేఖర్, ఉపేందర్, శంకర్, శివ, చంద్రం, నర్సింహారావు, పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం భవన నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**రామన్నపేట, సెప్టెంబరు27 ప్రభాతవార్త**

ఎస్.డి.పి నిధుల నుండి మంజూరైన పది లక్షల రూపాయలతో నిర్మించ నున్న మండల స్వర్ణకార భవన నిర్మాణపు పనులను బుధవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు నిండిన ప్రతీ స్వర్ణకారునికి పింఛన్ అందేలా చూస్తానని, జ్యూయలరీ షాపులలో పుస్తె, మెట్టెలు అమ్మకాలు జరపకుండా చర్యలు చేపట్టే విధంగా ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ దృష్టికి తీసుకెళ్ళి మెనిఫెస్టోలో పెట్టేవిధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం తెలంగాణ పోరాట యోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని



పురస్కరించు కుని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే చిరుమర్తి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు కన్నెగంటి వెంకటేశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు మారోజు అనంతచారి, మాజీ సర్పంచి ఆకవరపు మధుబాబు, జిల్లా కార్యదర్శి చొల్లేటి పాండురంగాచారి, జిల్లా కార్యవర్గసభ్యులు చొల్లేటి చంద్రశేకరాచారి, మండల ఉపాధ్యక్షులు ఆకవరపు శ్రీనివాసచారి, నరసింమాచారి, మారోజు రాఘవచారి పాల్గొన్నారు.

# పలు గ్రామాలలో గణేష్ నిమజ్జనం

**గుర్రంపోడ్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:**

గుర్రంపోడ్ మండల పరిధిలో గల పలు గ్రామాలు గుర్రంపోడ్, నడికుడ, బొల్లారం, పాల్వాయి, తెనెపల్లి, చేపూరులో బుధవారం గణేష్ నిమజ్జనం పలు గ్రామాలలోని యువత అంగరంత వైభవంగ కోలాటాలతో భజనలతో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ కలిసిమెలిసి సాంస్కృతిక కార్యక్రమాలు చేసుకుంటూ గణేష్ నిమజ్జనం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో విగ్రహాల దగ్గర్లో ఉన్న లడ్డు వేలం పాటలో పలువురు పోటాపోటీతో పోటిపడి లడ్డు దక్కించుకోవడం జరిగింది. పాల్వాయి గ్రామంలో కొండకింది వినోద్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి రూ.30వేల16లకు లడ్డును దక్కించుకోవడం జరిగింది.ఆ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల ఊపిరి కొండాలక్ష్మణ్ బాపూజీ

**కట్టంగూర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

ఉద్యమాల ఊపిరి ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ అని కట్టంగూర్ ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్‌లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీతతో కలిసి వారు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిది, 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని కూడా త్యజించిన త్యాగశీలి స్వాతంత్ర పోరాటం నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం ప్రత్యేక తెలంగాణ కోసం ఇలా మూడు దశల ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషించి దేశసేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ అన్నారు.



దశాబ్దాల తెలంగాణ కల సాకారమైన వేల ఆ స్వప్నాన్ని మాత్రం ఆయన చూడలేక పోయారని,ఉద్యమాలతోపాటు ప్రజాప్రతినిధిగా నిరంతరం ప్రజాసేవ కోసం తపించారని కొనియాడారు.ఈకార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఎంపీఓ మహ్మద్ అథర్ ఫర్వేజ్, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, ఎపిఎం చౌగోని వినోద తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు బాబోయ్ కుక్కలు

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ వీధి కుక్కలు రోజురోజుకు పెరిగి పోతున్నాయి. అధికారులు సరియైన చర్యలు తీసుకోకపోవడం వలన నందికొండ మున్సిపాలిటీలోని కాలనీ ప్రజలు కుక్కల కాటుకు గురి అవుతున్నారు. నందికొండ ప్రజలు వీధి కుక్కల బెడద నుండి కాపాడాలని కోరుతున్నారు. ఇటీవల కాలంలో హిల్‌కాలనీ చెందిన హరిక కుక్కకాటుకు గురై ప్రమాదకర పరిస్థితులలో ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై ఉంది. అధికారులు స్పందించి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుచున్నారు.

**కుక్కల బెడద నుండి కాపాడుతాం**

**వీరారెడ్డి నందికొండ కమీషనర్**

కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. ఈవిషయాన్ని ఉన్నతాధి కారులకు నివేదించాం.త్వరగా నివారణ చర్యలు చేపడుతాం. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కౌన్సిలర్‌గా మేం చర్యలు తీసుకుంటాం. హిరేకల్ రమేష్‌జి

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

**డిండి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

డిండి మండలంలోని డిండి, గోనకోల్, బొగ్గులదోన ప్రతాప్ నగర్ గోనబోయినపల్లి, కే.గౌరారం పోలింగ్ కేంద్రాలను బుధవారం డిండి తహ శీల్దార్ తిరుపతయ్య పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో మౌలిక సౌక



ర్యాలతో పాటు ఉన్నటువంటి వసతులు పరిశీలించారు. సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ. గోపరాజు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# మహాగణపతులని దర్శించుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**పెద్దవూర, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని పోతునూరు ఎనేమీదిగూడెం యువకులు, గ్రామస్తులు ఆహ్వానం మేరకు గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5 గణపతి మండలా వద్దకు సందర్శించి మహా వినాయకులని దర్శించుకున్న వినాయక విగ్రహాల దాత మన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శాలువాతో ఘనంగా సత్క రించారు. బుసిరెడ్డి పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని అన్నారు. వినాయకుడు బుద్ధిని, తెలివిని ఇచ్చే వాడిగా పూజిస్తారు. అన్ని విఘ్నాలు తొలగించే వినాయకుడికి ఇష్టమైన పుష్పాలు, పండ్లు, పత్రాలతో పూజించి వినాయకుని ఆశీస్సులు పొందాలని కోరారు. అదేవిధంగా వినాయకుడిని పూజించడం వల్ల నాయకత్వ లక్షణాలు, ఐకమత్యం అలవర్చుకుని ముందు తరాలకి బాసటగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతునూరు సర్పంచ్ తుమ్మా శ్రీను, పెద్దవూర



ఉపసర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి, తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రాంరెడ్డి, యూత్ అధ్యక్షుడు సాయికుమార్, షేక్ ముస్తాఫా, వంగాల లింగారెడ్డి, మాదవరెడ్డి, వడ్డపల్లి నారాయణరెడ్డి, నరసింహ, సుదర్శన్‌రెడ్డి , సంజీవరెడ్డి , రాజు, మధు, కొత్తపల్లి సుదర్శన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సతీష్, సైదులు, మధుసూదన్‌రెడ్డి, గాలి నరేందర్‌రెడ్డి, అబ్దుల్ కరీం, లక్ష్మయ్య, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్నయాదవ్, రఫీ, రవి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఎంపికైన నెట్‌బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందించిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ హిల్ కాలనీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి నెట్ బాల్ సెలక్షన్స్‌కు వివిధ పాఠశాలల నుండి 200 మంది క్రీడాకారులు వచ్చారు.వీరిలో 12 మంది బాలురు, 12 మంది బాలికలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన క్రీడాకారులకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి నల్లగొండ జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ ప్రసిడెంట్ నాగేశ్వర్‌రావు, సెక్రటరీ కిరణ్ కుమార్, సెయింట్ జోసెఫ్ స్కూల్ హెచ్‌ఎం సిస్టర్ అన్నమ్మ, సుపీరియల్ సిస్టర్‌బాల ట్రీజ్,సిస్టర్‌క్లారా, రిటైర్డ్ టీచర్ శివకుమార్ వీరిని అభినందించారు.ఎంపికైన క్రీడాకారులు ఈనెల 30వ తేది నుండి 2వ తేది వరకు సికింద్రాబాదులో బొల్లారంలో జరిగేరాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు హాజరుకానున్నారు. బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి చేతులమీదుగా ఎంపికైన విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, పెద్దవూర ఉపసర్పంచ్ మట్టపల్లి ప్రదీప్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి తిరుమలనాథ గుడి చైర్మన్ బుర్రి రామిరెడ్డి, వివియస్‌ప్రసాద్, మధూసూదన్‌రెడ్డి, అబ్దుల్ కరీం, షేక్ ముస్తాఫ,వంగాల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 33శాతం మహిళా రిజర్వేషన్‌లలో 93శాతం బిసి, ఎస్సీ, ఎస్టీలకు 93 శాతం వాటా కెటాయించాలి

**తిప్పర్తి, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:**




ధర్మ సమాజ్ పార్టీ తిప్పర్తి మండల కమిటి ఆధ్వర్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ మండల కన్వీనర్ రజిత నగేషన మహారాజ్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లులో 93శాతం బిసి,ఎస్సి,ఎస్టీ మహిళలకు ఉపకోట కెటాయించాలన్నారు. ఒకవేళ అలా జరగకపోతే అగ్రవర్ణ దొర పోయి దొరసాని పార్లమెంట్, అసెంబ్లీకి ప్రవేశిస్తారని అన్నారు.దీని వల్ల బిసి ఎస్సీ ఎస్టీ మహిళలకు అన్యాయం జరుగుతుందని రాజ్యసభలో ఈబిల్లు ఆమోదం పొందకూడదని, 93శాతం బిసి ఎస్సి, ఎస్టీ మహిళలకు ఉపకోట 93 శాతం కల్పిస్తే ధర్మ సమాజ్ పార్టీ బిల్లుకు మద్దతు తెలుపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి మండల కన్వీనర్ రజిత నగేష్ మహారాజ్, కో కన్వీనర్ శశి మహారాజ్, కో కన్వీనర్ నరేష్ మహారాజ్, మరియు మండల కమిటి సభ్యులు అభినయ మహారాజ్, రమేష్ మహారాజ్, శ్రవణ్ మహారాజ్, అనిల్ మహారాజ్, చందు మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**నాగార్జునసాగర్, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:**

తెలంగాణరాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటాన్ని నడిపిన కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ బడుగు, బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచారని చైర్మన్ అనూష శరత్‌రెడ్డి అన్నారు. అనంతరం కౌన్సిలర్ నిమ్మల ఇందిరా కొండయ్య గౌడ్‌మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన సూచించిన సంక్షేమ పథకాలు ఎంతో ఆదర్శం అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ108వ జయంతి సందర్భంగా బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ కార్యాలయంలో డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యేగా, డిప్యూటి స్పీకర్‌గా మంత్రిగా ఎన్నో పదవులను నిర్వహించిన బాపూజీ తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యజించి నిబద్ధత కలిగిన నేతగా చరిత్రలో నిలిచారని అన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ అనూషశరత్‌రెడ్డి, కౌన్సిలర్లు రమేష్‌జి, మంగ్యానాయక్, నాగశిరీషమోహన్‌నాయక్, నాగరాణి ఆదాస్ విక్రమ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




వార్త VAARTHA CLASSIFIEDS

**CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ నేను పాలకుర్తి సంతోష్ మరియు పాలకుర్తి సంతోష్ శర్మ తండ్రి సుందర్ శర్మ, ని॥ ఇంటి నెం. 5-152 గుండ్లపల్లి, యాదగిరిగుట్ట, జి॥ యాదాద్రి భువనగిరి, పిన్ నెం. 508 115ను నా పేరును పాలకుర్తి సంతోష్ కుమార్ శర్మగా మార్చుకొనుచున్నాను.

(Ro.No.063476)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు



**కోదాడ టౌన్ ప్రభాతవార్త:**

గత తొమ్మిదిరోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు బుధవారం గంగమ్మ ఒడికి చేరారు. కోదాడ పట్టణంలో బుధవారం నిర్వహించిన శోభాయాత్రతో పట్టణంలో వివిధ కళారూపాలు భక్తుల కోలాటాలతో రహదారులు రద్దీగా మారాయి. పట్టణంలో ఈ ఏడాది 118 విగ్రహాలు ఏర్పాటు చేయగా బుధవారం సుమారు 90వరకు విగ్రహాలు నిమజ్జనానికి వివిధ ప్రాంతాలకు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా వివిధ మండపాలలో ఏర్పాటు చేసిన అన్నదానానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. గణేష్ ఉత్సవ కమిటీ స్థానిక రంగా థియేటర్ వద్ద ఏర్పాటుచేసిన శోభాయాత్ర స్వాగతం వేదిక వద్ద వినాయకునికి స్థానిక నాయకులు స్వాగతం పలికారు. స్థానిక ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ వివిధ మండపాలను సందర్శించడంతోపాటు రంగా థియేటర్ వద్ద శోభాయాత్రలో పాల్గొని కొద్దిసేపు నృత్యం చేయటం పలువురిని ఆకట్టుకుంది. అన్ని మండపాల వద్ద ప్రతిరోజు లడ్డు వేలం పాట నిర్వహించినప్పటికీ బుధవారం స్థానిక కౌన్సిలంగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మనతో వద్ద 252 కేజీల లడ్డూను ఒక లక్ష ఇరవై ఒక్క వేలకు వేలం పాడారు. ఈ పాటలో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని వేలంపాట విజయతలను అభినందించారు. పట్టణంలో నిర్వహించిన శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటను జరగకుండా పట్టన సీఐ రాము ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు. కోదాడ పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జనం ప్రాంతంలో మున్సిపల్ శాఖ అన్ని ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో నిమజ్జనం కార్యక్రమం సజావుగా సాగింది కోదాడ పట్టణంలో వైన్ షాపులకు అధికారికంగా మూసివేసినప్పటికీ బెల్ట్ షాపులలో మద్యం విచ్చలవిడిగా విక్రయించడం జరిగింది.

# కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**అనంతగిరి, ప్రభాతవార్త :**

పంచాయితీ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13సంవత్సరాలుగా పని చేస్తున్న 32మంది జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు, గ్రామ పంచామయితీలలో పనిచేస్తున్న 1619 మంది ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేల్, జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఈ పంచాయితీ ఆపరేటర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట యల్లేశ్వరరావు, ఆపరేటర్ కరుణ్ బుధవారం అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీపీకు సమ్మె నోటీస్ ఇవ్వటం జరిగింది. ఈ విషయంలో ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్ 8నుండి 10 గ్రామ పంచాయితీ పనులు చేస్తున్నారనీ, ప్రభుత్వానికీ కావాల్సిన సమాచారమును ఎప్పటికప్పుడు నివేదికలు అన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా అందజేస్తున్నారని. గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లకు పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈ పంచాయితీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలి.



మహిళా ఉద్యోగులందరికీ ఆరోగ్య భీమా కల్పించి, ఇపిసిఓ లకు ఆరోగ్య భద్రతను కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను మరియు సహకారమును ఈ పంచాయితీ ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలనీ కోరారు. ఈ విషయమును కోదాడ ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు.

# కూలిన ఇంటి పైకప్పు

## -తృటిలో తప్పిన పెను ప్రమాదం

**అనంతగిరి, ప్రభాతవార్త :**

ఇంటి పైకప్పు కూలి ..రెప్ప పాటులో గృహిని ప్రమాదం నుండి తప్పించుకున్న సంఘటన అనంతగిరి మండల ఖానాపురం గ్రామంలోని 3వ వార్డులో బుధవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కొలిచలం లక్ష్మినారాయణ గృహం గత ప్రభుత్వంలో ఇందిరమ్మ కాలనీలో భాగంగా 45సంవత్సరాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం ఇల్లు పూర్తి స్థాయిలో నెలల భారీ ఉంది. ఎప్పటికప్పుడు ప్రాణాలను అరచేతిలో పట్టుకొని ఆ కుటుంబం ఆ ఇంట్లో జీవనం కొనసాగిస్తుంది. ఈ క్రమంలోనే బుధవారం మధ్యాహ్నం సమయంలో ఇంటిలో పనిచేస్తున్న లక్ష్మినారాయణ భార్య సుగుణమ్మ బయట ఎవరో పిలవడంతో ఇంటి లోపల నుండి బయటకు వచ్చి వారితో మాట్లాడుతూ ఉండగా ఒక్కసారిగా ఇంటి పైకప్పు కూల పడింది. దీంతో



సుగుణమ్మ భయందోళనకు గురైంది. ఏం జరిగిందో అర్థం కాక ఆమె ఒకింత ఆందోళనకు గురైంది. పేద కుటుంబానికి చెందిన మాకు ప్రభుత్వం కట్టిన పైకప్పు కూలడంతో ప్రస్తుతం నిలువ నీడ లేకుండా పోయిందని ఆవేదన చెందారు. ప్రస్తుతం గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నానని ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చొరవ చూపి పేద వర్గానికి చెందిన మాకు గృహలక్ష్మి వర్తింపచేయాలని వారు కోరారు. 45 సంవత్సరాలు ఇండ్లు కావడంతో 3,4,5 వార్డులలో చాలా ఇండ్లు సుమారు 50 నుండి 60 నెర్రలు భారీ ఉన్నాయి. దీంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు.

# గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

గులాబీ జెండా తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుంది అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోతె మండల నామవరం, మామిళ్లగూడెం, అన్నారుగూడెం గ్రామాలకు చెందిన ఓపిడిఆర్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 200మంది ఎమ్మెల్యేల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్దిని చూసి ప్రజల బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం సైదులు, మండల ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు పాషా, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల నగేష్, కొత్తపల్లి శ్రీనివాస్, చింతలపాటి రవి, నాయకులు యాతాకులు వెంకన్న, దామల చిన్న వెంకన్న, యువత ప్రధాన కార్యదర్శి చంటి, నాయకులు పుల్లయ్య, మట్టిపెల్లి ఎంకన్న, రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.







# శోభాయామనంగా గణేష్ నిమజ్జనం

**నడిగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం వినాయక చవితి వేడుకల్లో భాగంగా గణేష్ నిమజ్జనం వైభవోపేతంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలను ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి గ్రామ వీదుల గుండా ఊరేగింపు చేశారు. గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. నవరాత్రులను అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధలతో చేపట్టారు. నడిగూడెం, బృందావనపురం, సిరిపురం, వల్లాపురం, తెల్లబెల్లి, రత్నవరం, రామాపురం, తదితర గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ప్రత్యేక పూజలు చేపట్టారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాగర్ ఎడమ కాల్వ, పాలేరు రిజర్వాయర్‌లలో, చెరువుల్లో నిమజ్జనం చేశారు. నడిగూడెంలో పలు విగ్రహాల వద్ద ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక యాదవబజార్‌లో వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరిలివచ్చి అన్నదానంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు అధ్యాత్మికత కలిగి ఉండాలన్నారు. గ్రామప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని విఘ్నేశ్వరున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# లడ్డు వేలం పాట

**నడిగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో వినాయకచవితి వేడుకల్లో భాగంగా బుధవారం లడ్డు వేలం పాట నిర్వహించారు. నిమజ్జనానికి ముందు చేపట్టిన వేలం పాటలో పలువురు భక్తులు పాల్గొన్నారు. నడిగూడెంకు చెందిన నూనె శేషమ్మ రూ.9 వేలకు లడ్డు వేలం పాట దక్కించుకున్నారు. అదే విధంగా పండ్ల వేలం పాట రూ.2 వేల 700కు గజ్జి అప్పారావు దక్కించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి లడ్డు, పండ్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరత్నం, సూర్యప్రకాష్‌రావు, దయాకర్, శ్రీనివాసరావు, మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలం పాటలు నిర్వహించారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న డిమాండ్ చేశారు. ఈ నెల 28 నుంచి సమస్యల పరిష్కారంలో భాగంగా కార్మికులు సమ్మెకు దిగుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల వేతనాలు పెంచుతున్నట్లు ప్రకటించి నేటికీ అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం చెల్లించే బిల్లులు తక్కువగా ఉండడం కూరగాయలు, నిత్యావసర వస్తువులు, లడ్డుల ధరలు విపరీతంగా పెరగడంతో కార్మికులకు భోజన పథకం నిర్వహణ ఇబ్బందిగా మారిందన్నారు. అప్పులు తెచ్చి పథకాన్ని నిర్వహిచాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో నేటి నుంచి సమ్మె కొనసాగుతుందని తెలిపారు.

# ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడుగా సమీర్

**చండూరు,27సెప్టెంబర్,ప్రభాతవార్త:**

చండూరు పట్టణ ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడుగా సమీర్‌ను బుధ వారం ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జ్ చలమల కృష్ణారెడ్డి, ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోడి గిరిబాబు ఆధ్వర్యంలో విద్యార్థ సమస్యల పరిష్క రించడంలో తనవంతు కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారి కి ధన్యవాదాలు తెలిపారు.

## కొండాలక్ష్మణ్ బాపూజి సేవలు చిరస్మరణీయం

**.... ఎమ్మార్వో శంషుద్దిన్**

*చింతపల్లి,27సెప్టెంబర్,ప్రభాతవార్త:*



కొండాలక్ష్మణ్ బాపూజి సేవలు చిరస్మరణీయమైనవని చింతపల్లిమండల తహసీల్దార్ శషుద్దిన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో కొండాలక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ కొండాలక్ష్మణ్ బాపూజి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు చేసిన పోరాటంలో కీలక పాత్ర పోషించారన్నారు.రాజకీయంగా వివిద హోదాలలో పనిచేశారని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటంలో తన మంత్రి పదవికి రాజీనామా చేసి వంతు నిరసన తెలిపారన్నారు.వారి జీవన విధానం నేటి తరానికి ఆదర్శం అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వ బాపూజి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని, అంతేకాకుండా తెలంగాణలో ఏర్పాటు చేసిన ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజి పేరు పెట్టి వారిని గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 27:*





అచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో హాలియాలో బుధవారం పట్టణ అధ్యక్షులు చెరుపల్లి ముత్యాలు అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మండల పార్టీ అద్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు అయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకట రెడ్డి, సురభి రాంబాబు, వెంకటయ్య, గోపిశెట్టి సైదులు, బందిలి సైదులు, యడవల్లి నాగరాజు, సంధ్యారాము, బాబోద్దీన్, గంజి రాములు, గంజి సాంబయ్య, గద్దె నాగరాజు, గంజి కృష్ణ, తీరందాసు రవి, కొక్కు నాగరాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**పద్మశాలి సంఘం అద్వర్యంలో:** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని హాలియాలోని ప్రధాన సెంటర్‌లో పద్మశాలి సంఘం అధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కుక్కడాల అంజనేయులు అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా అయన చిత్రపటానికి పూల మాలలు వేస నివాళులర్పించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్, కృష్ణ, గద్దె రాజు, కొంగరి రవి, ఐటీపాముల శంకర్, రాపోలు వాసు, శ్రీను, యాదగిరి, లక్ష్మి నారాయణ, బోడ నారాయణ, గంజి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ కార్యాలయంలో:** హాలియాలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్య క్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ అడెపు రామలింగయ్య, సపావత్ హరిసింగ్, పగిడిమర్రి మరి యమ్మ, బూడిద హరికృష్ణ, సురభి రాంబాబు, పోదిల శ్రీనివాస్, రమావత్ రాజేష నాయక్, పోషం శ్రీనివాస్, గుంటుక వెంకట్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయుల అధ్వర్యంలో:** హాలియాలోని అమరవీరుల స్థూపం వద్ద ఉపాధ్యాయుల సంఘం అద్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఉపాధ్యాయులు మందా సైదులురావుగౌతమ్, ఈగల లింగయ్య, లింగాల నాగయ్య, పిట్టల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ,27సెప్టెంబర్,ప్రభాతవార్త:*



గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మన ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్య క్రమంలో భాగంగా దేవరకొండ మండలం పెద్ద తండాలో 83 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు,శేరిపల్లి గ్రామంలో 36 లక్షల లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులకు, అదేవిదంగా అదే గ్రామంలో 2.80 కోట్ల లక్షల రూపాయల వ్యయంతో చేపడుతన్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాన చేశారు.ఈ సందర్భంగా గ్రామంలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు.రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, 24గంటల ఉచిత విద్యుత్ ,గ్రామాలలో వైకుంఠధామాలు, సిసిరోడ్లు, కళ్యాణలక్ష్మి, తదితర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు.ఈ కార్య క్రమంలో జెడ్పీటిసి సలహా దారుడు మారుపాకుల సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు టివిఎన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ రమావత్ పద్మ తులచ్యానాయక్, సత్తయ్య, ఎంపిటిసి రమావత్ నర్సింహా, ఉప సర్పంచులు మోహన్, చిన్న శ్రీను, పల్లెం శ్రీను, మాడెం మల్లేష్, బిఆర్ఎస్ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మాడెం ఇద్దయ్య, యాదవాచారి, యాదగిరి, అంజి ,తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ కార్యాలయం ముందు అంగన్‌వాడీల వంటావార్పు

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 27:*



అంగన్‌వాడీల సమ్మె 17 రోజులు పూర్తవుతున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో బుధవారం ఐసీడీఎస్ కార్యాలయం ముందు అంగన్ వాడీలు, అయాలు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసంద ర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు మాట్లాడుతూ అంగన్‌వాడీలు చాలీ చాలనీ జీతాలతో పస్తులుతో ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తూ నేటికి స్పందించకపోవడం దారుణమన్నారు. వీరికి కనీస వేతనం 26వేలు, ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ జిల్లా నాయకులు అంబటి మనెమ్మ, సుగుణమ్మ, ఎల్లమ్మ, పర్వీన్, శాంత, నీల, ఫుష్పమ్మ, కాశమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రలో జాగ్రత్తలు పాటించాలి

**...ఎస్ఐ సతీష్‌రెడ్డి**

*చింతపల్లి,27సెప్టెంబర్,ప్రభాతవార్త:*

గణేష్ శోభాయాత్రలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, శాంతియుతంగా గణేష్ నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని చింతపల్లి ఎస్ఐ సతీష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని తిదేడు గ్రామంలో బుధవారం వినాయక మండపాలను సందర్శించి వినాయక యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కమిటి సభ్యులు ఎస్ఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎస్ఐ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రలో నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని,అసాంఘిక శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిదంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ఇతరులకు ఇబ్బందులు కలిగించే విదంగా ప్రవర్తించినా, నిబంధనలు ఉల్లంఘించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తీదేడు సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు సిమర్ల కృష్ణ యాదవ్, మర్రు శ్రీనివాస్‌రావు, శ్రీ వినాయక యూత్ సభ్యులు మెరిక శంకర్, మెరిక చిన్న శంకర్, ఉడుత శంకర్,శివర్ల ఆంజనేయులు, ఇడమెని నాగేష్, రెడ్డి పరమేష్, జక్కుల శ్రీను, జక్కుల మధు, బృంగి శివయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**మూడవ రోజుకు చేరిన ఆశాల సమ్మె**

*కట్టంగూర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*



తమ న్యాయమైన డిమాండ్ల సాధనకొరకు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మె బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమ్మెను ఉద్దేశించి ఆశా వర్కర్ల సంఘం జిల్లా నాయకురాలు తవిటి వెంకటమ్మ, మండలశాఖ అధ్యక్షురాలు చౌగోని ధనలక్ష్మిలు మాట్లాడుతూ తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని ఏండ్లకు ఏండ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ తాము సేవలందిస్తున్నామని, ప్రభుత్వం తక్షణమే తమ న్యాయ మైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరి సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, రైతు సంఘం మండల అధ్యక్షులు ఊట్కూరి యాదయ్యలు తమ సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో ఆశా వర్కర్లు భూపతి రేణుక, ఐతగోని విజయలక్ష్మి, గడగోజు సుజాత, పార్వతమ్మ, గాజుల శ్రీదేవి, రేణుక, అనిత, అబ్బగోని సంతోష,శోభ,మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆశా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బీఎస్‌పీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 27:*



వచ్చే సాదారణ ఎన్నికల్లో బీఎస్‌పీ పార్టీ బలోపేతం కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అద్యక్షులు వూదరి సైదులు పిలుపునిచ్చారు. బుధవారం హాలియాలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బూత్ కమిటీలను నియమించారు. వచ్చే నెల 7వ తేదీన అర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పెద్దవూర మండలం పోతునూరు టోల్‌గేటు నుంచి బైక్ ర్యాలీ ఉంటుందని ఈర్యాలీలో పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కన్వీనర్లు పోకల ఎలిజిబెత్, గోసుకొండ కవిత, కత్తుల కాన్సిరాం, బత్తుల ప్రసాద్, ముదిగొండ వెంకటేశ్వర్లు, బైరాగి విజయ, రేపాక నర్సింహా, రమేష్, కుక్కముడి ముత్యాలు, జిల్లా మధు, నగేస్, వలికి సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పనితీరుకు మూడోసారి పట్టం కట్టాలి

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కట్టంగూర్,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసే మంచిపనులను చూసి ప్రజలు మూడోసారి బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చెర్వుఅన్నారం, గార్లబాయి గూడెంలలో రూ.55లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ హాళ్ళు, పంచాయతీ భవనానిని, అంతర్గత సిసి రోడ్లకు ఎమ్మెల్యే చిరుమర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని గత తొమ్మిదేండ్లలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. నేడు దేశంలోని ఏరాష్ట్రంలోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆసరా సాయం అసహాయుల జీవితాల్లో ఉషోద యమన్నారు. అత్యధికంగా పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఎమ్మెల్యే చిరుమర్తి పేర్కొన్నారు. గడిచిన ప్రభుత్వ హయాంలో రూ.70ల పెన్షన్ ఇస్తే నేడు వృద్ధులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు,బీడీ కార్మికులకు 2016/-లను, వికలాంగులకు 3016/-లను అందిస్తున్న ప్రభుత్వం అని తెలిపారు. కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. చేతి వృత్తులు చేసుకుని జీవిస్తున్న వెనకబడిన తరగతుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. ప్రతీ గడప గడపకు సంక్షేమన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చిరుమర్తి స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నార్కట్ పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, కట్టంగూర్



పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనం చెల్లించాలి : తుమ్మల

కట్టంగూర్,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

వైద్య,ఆరోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్స్‌కు 18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం ఆశా వర్కర్ల రెండవరోజు సమ్మె సందర్భంగా కట్టంగూరు యంపిడివో ముందు 2వ రోజు నిరవధికసమ్మెకు హాజరై వీరారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు,రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం. ఆన్లైన్ పనిచేయడం. బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. వీటితోపాటు గర్భిణీ, బాలింతలు, చిన్న పిల్లలకు, ఇతర ప్రజలకు సేవలు అందిస్తున్నారు. కరోనా మహమూరి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశ వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది.ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశలకు నేటికీ వేతన నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ,మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చెవుగోని ధనలక్ష్మి, రేణుక,నాయకురాలు పార్వతమ్మ ,రేణుక, గాజుల శ్రీదేవి,భారతి,సుజాత,సంధ్య,అనిత,శోభ మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న అంజయ్య పాల్గొన్నారు.

# వేధింపులు ఆపకపోతే కమీషనరేట్ ముట్టడిస్తాం

## .... పల్లా దేవేందర్‌రెడ్డి

చింతపల్లి,27సెప్టెంబర్, ప్రభాతవార్త:



చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై ఐసిడిఎస్ అధికారులు ఒత్తిడి చేస్తూ డ్యూటీలో జాయిన్ కావాలని బెదిరిస్తున్నారని ,బెదిరింపులు ఆపకపోతే కమీషనరేట్ ముట్టడిస్తామని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 17వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా ఎంఆర్ఓ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తావరకు ర్యాలీ నిర్వహించి మనవహారం చేపట్టారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ గత 48ఏళ్లుగా ఐసిడిఎస్‌లో 70వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు చాలీ చాలని వేతనాలతో ప్రజలకు సేవలు అందిస్తున్నారన్నారు.వారిని ప్రభుత్వం శ్రమ దోపిడికి గురి చేస్తుందనిఅన్నారు.అధికారులు బెదిరింపులు మాని జేఏసి నాయకులతో చర్చలుజరిపి వారి సమస్యలు పరిష్కరించాలనిలేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కనీస వేతనం 26వేలు, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్,ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసో సియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యదమ సుమతమ్మ, రమాదేవి, యాదమ్మ, వెంకటమ్మ, జ్యోతి, అంజలి, పద్మ, శాంతకుమారి, సరిత, వీణ, అలివేలు, స్వరాజ్యం, స్వర్ణ, సరస్వతి, ధనలక్ష్మి, భారతి, ఎల్లమ్మ, బక్కమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శోభయాత్ర

## -డిజె పాటలు

## -తీన్మార్ నృత్యాలతో కోలహాలం

పెద్దవూర, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి మండపం దగ్గర భక్తుల సందడితో ఆహ్లాదంగా మారుతుంది. గణపతి ఉత్సవాల్లో విగ్రహా ప్రతిష్టించడం, నిమజ్జనం ఎంత వైభవంగా చేస్తారో అలానే లడ్డూ వేలం పాట కూడా అంతే ఘనంగా నిర్వహిస్తారు. బట్టుగూడెంలో నిమజ్జనం రోజు నిర్వహకులు 23కిలోల అడ్డు, కలషం, పట్టువస్త్రాలు విడివిడిగా వేలం వేశారు. లడ్డుపాట రూ.1,116తో మొదలయి భక్తులు ఆ లడ్డూని పొందేందుకు అధిక సంఖ్యలో పాల్గొని వేలం పాటను ఆసక్తిగా మలిచారు. చివరికి గ్రామానికి చెందిన గుంటుక కృష్ణారెడ్డినాగమణి దంపతులు 72,116 వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. అలాగే కలషం 7,116లకు నక్కల శంకర్‌రెడ్డిఇందిర దంపతులు పట్టువస్త్రాలు 3,116 కూన్‌రెడ్డి రామాంజిరెడ్డిరేణుక దంపతులు దక్కించుకున్నారు. లడ్డు ధర ఇంత పలకడం ఇదే తొలిసారి అని నిర్వాహకులు తెలిపారు. అనంతరం బొజ్జ గణపయ్యని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా డిజె పాటలు, తీన్మార్ డ్యాన్స్‌లు మధ్య సందడిగా గణపతిని భక్తులు శోభయాత్ర కన్నుల పండుగగా నిర్వహించి నాగార్జునసాగర్‌లోని ఆంధ్రా, తెలంగాణ సరిహద్దులోని కొత్త బ్రిడ్జి వద్ద సాగర్ జలాశయంలో నిమజ్జనం చేశారు.






# భక్తి శ్రద్దలతో వినాయక చవితి

## గణేష్ సేవలో బద్దం సుధీర్

తిప్పర్తి, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:



తిప్పర్తి మండలంలోని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జనని ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బద్దం సుధీర్ అన్నారు. తిప్పర్తి మండలంలోని పలు గ్రామాలలో అన్నదానాలతో పాటు విగ్రహాలు ఇవ్వడంతో పాటు తిప్పర్తి మడల కేంద్రంలోని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న పండుగ సందర్భంగా లక్షరూపాయలు గణనాధులకు ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు భక్తి భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. ఈ సంవత్సరం గణేష్‌ని దయతో పాడిపంటలతో సమృద్ధిగా పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఎంపిటిసి1 పల్లె ఎల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదిమూలం ప్రశాంత్, గౌడ సంఘం మండల అధ్యక్షులు తండు సతీష్‌గౌడ్, వంగూరి గిరి, లక్ష్మణ్, బొల్లేపల్లి సైదులు ముదిరాజ్, మెరుగువెంకన్న, గణేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ అధ్యక్షుడిగా కంకణాల నాగిరెడ్డి

నల్లగొండటౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షునిగా కంకణాల నాగిరెడ్డి నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు.పార్టీ అభివృద్ధి కొరకు పట్టణంలో బిజెపి కార్యక్రమాలకు విరివిగా పనిచేయాలని కోరారు.నాగిరెడ్డి గతంలో నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్‌గా,పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నాగిరెడ్డి తన పూర్తి సమయాన్ని పార్టీ కోసం కేటాయించాలని శ్రీధర్‌రెడ్డి కోరారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే కూసుకుంట్ల

చౌటుప్పల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రాంత ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ తెలంగాణ సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దండుమల్కాపురంలో నిర్మించిన 130 ఇండ్లను బుధవారం గ్రామంలో జరిగిన రెండు పడకల ఇండ్ల ప్రారంభోత్సవం, లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను అందుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ జగన్నాధరావు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచు యాదగిరి, ఎంపిటిసి శ్రీనివాసరావు, ఆర్ఐ బాణాల రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులున్నారు.



## నర్సమ్మ మృతికి వేముల పుష్ప ఘననివాళి

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 5వ వార్డుకు చెందిన కర్నాటి అంజిరెడ్డి మాతృమూర్తి కర్నాటి నర్సమ్మ మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప బుధవారం ఆ గ్రామానికి వెళ్లి నర్సమ్మ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుమారుడు అంజిరెడ్డిని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆమె వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయ కులు కాటం సత్తయ్య, అంతటి నర్సింహగౌడ్, అంశాల సత్య నారాయణ, దేశబోయిన మల్లేష్, కర్నాటి మల్లారెడ్డి, ఉంగరాల పటేల్, గోలి మహేష్, సురుగురు రఘుమారెడ్డి, ఆరూరి నర్సింహ, దాసరి రాజు, గుర్రం ఆంజనేయులు, ఆరూరి శివ, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ఆశయసాధనకు కృషి: సీపీఎం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



తెలంగాణ గడ్డపై భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పౌరుషాన్ని, త్యాగాన్ని, పోరాటాని ఓన మహిళలు స్ఫూర్తిగా తీసుకుని ఆమె ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో మంగళవారం రాత్రి సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఉగ్రరూపం దాల్చిందని, దీంతో దొరలు, భూస్వాముల గడీలను ప్రజలు కూలగొట్టారన్నారు. సాయుధ పోరాటంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కోనేటి రాములు, నాయకులు రూపని ఇద్దయ్య, మామిడి గణేష్, రుద్రారపు భిక్షం, వీరమళ్ల చంద్రయ్య, వెంకన్న, శంకరయ్య, మామిళ్ల వెంకటయ్య, మెట్టు అచ్చాలు, గణేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం

చిట్యాల రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని బీసీ కాలనీలో ఆ కాలనీవాసులు ఆధ్వ ర్యంలో ప్రతిష్టించిన వినాయక మంపడం వద్ద మంగళవారం రాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు దాతల సహకారంతో భక్తులకు మహా అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు తోటకూరి లక్ష్మీసత్తయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు తోటకూరి గట్టయ్య, బత్తుల మల్లేష్, కాటం గణేష్, బత్తుల సాయి, కాటం శ్రీను, నూతి వెంకటేష్, నీలకంఠం రాజు, బత్తుల రాజు, కాలనీవాసులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియూత నిరసన కార్యక్రమాలకు అడ్డు చెప్పిన మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

నకిరేకల్,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



తెలుగు దేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన శాంతియుతంగా తెలంగాణలో నిరసన చేసిన ఐటి ఉద్యోగస్తులు గాని చంద్రబాబు అభిమానులు గాని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గాని చేసిన నిరసన కార్యక్రమాలు తెలంగాణలో చేయవద్దని బిఆర్ఎస్ మంత్రి కెటిఆర్ మాట్లాడడం బాధాకరం, దీనిని నకిరేకల్ తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రపంచంలోని తెలుగు ప్రజ లందరూ వివిధ రాష్ట్రాల ప్రజలు మేధావులు నిరసనలు తెలిపారు. మీకెమి అభ్యంతరమో తెలియలం లేదు. ఈ పరిస్థితి అధికారం పోయిన తరువాత మీకు రావచ్చు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ మూలాలు, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కళ్ళగట్టినట్లుగా హైద్రాబాద్‌లో కానోస్తుంది. అందుకే ఈ నిరసనలు, మీ విధానం సరైనదికాదు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంట్ కమిటి అధికార ప్రతినిధి నక్కరాంబనేష్ ముదిరాజ్, నకిరేకల్ పట్టణ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి యస్‌కె లతీఫ్, ఉపాధ్యక్షుడు గాదగోని ఏడుకొండలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

నకిరేకల్,సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



నకిరేకల్ మండల తాటికల్ గ్రామంలో బుధవారం తెలంగాణ ఉద్యమ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజి సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, తాటికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కారంగి ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు వార్డు మెంబర్ నూక సుధాకర్, మల్లయ్య, రాజు, రాంబాబు, రాము, అంజయ్య, రాములు, వెంకన్న, లింగయ్య, రమేష్, గోపి, శ్రీను, రాజేష్, సైదులు, బాలకృష్ణ, కొండయ్య,జానీ, శంకర్, ఎల్లయ్య, మండి యూపుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక ప్రసాద్, వెంటెపాక నక్షత్, నల్లగొండ సాయి, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన శ్రీకృష్ణ యాదవ సంఘం ప్రతినిధులు

బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని శ్రీకృష్ణ యాదవ సంఘం మండల కమిటీ ప్రతినిధులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గండు బస్వయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి తిప్రబోయిన ఐలయ్య, ఉపాధ్యక్షులు గండు కొమురయ్య, కార్యదర్శి ఏర్పుల నాగరాజు, కోశాధికారి వీర మల్లేశం, సలహాదారులు సన్నిబోయిన ప్రసాద్, బింగి జంగయ్య, పర్వతం శ్రీహరి, గొల్లగూడెం మాజీ సర్పంచు గుండెబోయిన మల్లేశం, గండు అంజయ్య తదితరులున్నారు.






## నేడు ఎమ్మెల్యే పర్యటన

చిట్యాల, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:



చిట్యాల పట్టణంలో పలు కుల సంఘాల భవనాలకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేయనున్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద గల పెద్దమ్మ దేవాలయం సమీపంలో యాదవ, కురుమ సంఘం భవనానికి భువనగిరి రోడ్డులో గౌడ సంఘం ఆర్ఎంపిల సంక్షేమ భవనానికి నేడు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారని మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్ తెలిపారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

చిట్యాల, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కి చెందిన 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 29, 30న జరిగే జిల్లాస్థాయి పోటీలో వీరు పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ కె.శ్రీదర్, ప్రధాన ఉపాధ్యాయుడు బి.యాదగిరి, పిఈటి హుస్సేన్‌లు విద్యార్థులను అభినందించారు.

## రూ.1,00,116లు పలికిన గణపతి లడ్డు

కోదాడ రూరల్ ప్రభాతవార్త:



ఖమ్మం రోడ్డులో గల వెంకటేశ్వర గ్రీన్ హిల్స్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు కాలనీవాసులు పలు రకాల సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించుకొని వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ లడ్డూ పాటను కాలనీకి చెందిన ఇమ్మడి రమేష్ రూ.1,00,116లకు దక్కించుకున్నారు. కాలనీవాసులు ఇమ్మడి రమేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ కందిబండ వెంకటేశ్వరరావు, నరసింహారావు, కాలనీ ప్రెసిడెంట్ తీగల నరసింహారావు, జనరల్ సెక్రటరీ నరేంద్ర ప్రసాద్ ఇమ్మడి అనంత చక్రవర్తి, సభ్యులు తీగల నరేష్, సురేష్, కరుణాకర్,గంటా శ్రీనివాస్, గుడు గుంట్ల శ్రీనివాసరావు, బుడిగం రమణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

బీబీనగర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

బీబీనగర్ మండల పద్మశాలి సంఘం ఆద్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో సంఘం అద్యక్షులు మంత్రి బాలరాజు, ఇంజమూరి ప్రభాకర్, వవల్దాస్ శివయ్య, వీరేశం , పరాంకుశం, కోట సత్యనారాయణ, శ్రీనివాస్, శంకర్, నవీన్, దాస్, హరిక్రిష్ణ, గాజుల రజిత, దావత్ సరళాదేవి, రఘురాము, నర్సింహా, మల్లేశం, ప్రకాష్ తదితరులున్నారు.

# ఘనంగా గణనాథుల నిమజ్జనం

- పలు ప్రాంతాల్లో కోలాహలం
- రంగులు చల్లుకొని డ్యాన్స్‌లు చేస్తూ దద్దరిల్లిన డిజె, పాటల మోత
- నల్లగొండలో శోభాయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్, ఎస్పి
- రూ.36లక్షలకు లడ్డూను దక్కించుకున్న దళిత సంఘాల నేత పెరిక కరణ్ జయరాజు





నల్లగొండ టౌన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త: భక్తుల నవరాత్రుల పూజలందుకున్న వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని జిల్లా ప్రజలు, భక్తులు బుధవారం కోలాహలంగా భారీ ఊరేగింపులతో శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. పార్వతీ ముద్దుల తనయ గణపయ్య నిమజ్జన శోభాయాత్రలు ఉదయం నుండి మొదలై అర్ధరాత్రి వరకు కూడా కొనసాగగా గంగమ్మ ఒడి చేరిన గణపయ్యలతో నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిశాయి. గణేష్ శోభయాత్రలు నృత్యాలు,కోలాటాలు, డప్పుచప్పుళ్ళు, బ్యాండుమేళాలు, బాణసంచా పేలుళ్ల మధ్య, విచిత్ర పౌరాణికవేషధారణల మధ్య పిల్లాపెద్ద ,మహిళా బేదం లేకుండా అంతా ఆటపాటలతో, భజనలతో గణపతి బొప్పా మోరియా శోభాయాత్రలతో గణేషుడి నిమజ్జనోత్సవాలను సంబరాలుగా నిర్వహించారు. జిల్లా కేంద్రం నల్లగొండలోని హనుమాన్ నగర్ 1వ నెంబర్ వినాయకుడి వద్ద ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఎస్పీ కె. అపూర్వరావు, ఆర్ఎస్ఎస్ తెలంగాణ నాయకులు అన్నదానం సుబ్రహ్మణ్యం, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్,కమీషనర్ కెవి రమణాచారి,బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి,వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, నాగం వర్షిత్‌రెడ్డి, గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నేతి రఘుపతి,మామిడి శ్రవణ్, కౌన్సిలర్లు, అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.

**ర్యాలీతో వచ్చిన నాయకులు**

నల్లగొండ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో 1వ నెంబర్ విగ్రహం వద్ద జరిగే శోభాయాత్ర ప్రారంభ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలతో వేర్వేరుగా ర్యాలీగా వచ్చారు.నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి బైక్ ర్యాలీతో తన ఇంటి వద్ద నుండి విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన అనుచరులతో శోభాయాత్ర ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. మరోనేత ఆర్కెఎస్ ఫౌండేషన్ 8వ వార్డు కౌన్సిలర్ తన కార్యకర్తలతో భారీ ర్యాలీతో శోభయాత్ర కార్యక్రమానికి చేరుకున్నారు. ముగ్గురు నాయకులు ఒకేసారి రావడంతో పోలీసులకు చెమటలు పట్టాయి.

**హోరా హోరిగా సాగిన లడ్డు వేలం పాట**

1వనెంబర్ వినాయకుని వద్ద లడ్డు వేలం పాట హోరాహోరిగా సాగింది గత సంవత్సరం రూ.11లక్షలకు లడ్డ దక్కిచుకున్న బిజెపి నేత శ్రీనివాస్‌రెడ్డి ఈసంవత్సరం ఆ లడ్డు రూ.36లక్షలకు పలికింది. రూ.33 లక్షలకు పాడిన పిల్లి రామరాజు యాదవ్, రూ.34లక్షలకు కాంగ్రెస్ నేత కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి పాట పాడారు. బిజెపినేత నాగం వర్షిత్‌రెడ్డి రూ.35లక్షలకు పాట పాడగా దళిత సంఘాల నేత పెరిక కరణ్ జయరాజ్ రూ. 36లక్షలకు పాడి గణపతి లడ్డును దక్కించుకున్నాడు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం లడ్డు వేలం పాట రెండింతలు పెరగడంతో భక్తులు ఆశ్చర్యపడుతున్నారు. కోమటిరెడ్డివెంకట్‌రెడ్డిని అవమానపరిచిన ఉత్సవ కమిటి శోభయాత్ర ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డివెంకట్‌రెడ్డికి అవమానం ఎదురయింది. శోభయాత్ర ప్రారంభ సమయంలో మొదటి విగ్రహం వద్దకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేరుకున్నారు. ఆ సమయంలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో సమావేశం జరుగుతుంది. ఉత్సవ కమిటి ఆ సమావేశానికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆహ్వానించలేదు. దీంతో కోమటిరెడ్డి గణేషుడు వద్ద పూజలు జరిపి పక్కనే ఉన్నచెట్టు కింద కొద్దిసేపు నిలబడి తిరిగి వెళ్లిపోయాడు.

**నిమజ్జన భద్రత కోసం 600మంది సిబ్బంది**

గణేష్ నిమజ్జన శోభయాత్ర సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ భారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పి, ఒక ఏఎస్పి, ఐదుగురు డిఎస్పిలు, 16మంది సిఐలు, 50 మంది ఎస్సైలు, 534మందికిపైగా ఏఎస్‌ఐలు, కానిస్టేబుళ్ళు, హోంగార్డులు, ఏఆర్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. వీరికి మద్దతుగా ప్రతి సబ్ డివిజన్ నుంచి 50మంది చొప్పున మూడు డివిజన్లనుంచి 170 మంది పోలీసు వాలంటీర్లు కూడా ఈ గణేష్ శోభయాత్ర సభలో పాల్గొన్నారు.

**చెరువుల వద్ద గజ ఈతగాళ్ళ ఏర్పాటు**

గణేష్ నిమజ్జన సమయంలో చెరువుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిసికెమెరాలతో పాటు వీడియోలు, నిఘా బృందాల పర్యవేక్షణ కొనసాగింది. నిమజ్జనోత్సవ ఘాట్ల వద్ద బారికెడ్లు, క్రేన్లు, నాటుపడవలు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు ఏర్పాట్లు చేశారు. చెరువులు, ఘాట్‌ల వద్ద రాత్రుల్లో నిమజ్జనానికి ఇబ్బంది లేకుండా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

# రైతు అభివృద్ధే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు తీసుకువచ్చింది**

**స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

రామన్నపేట, సెప్టెంబరు27 ప్రభాతవార్త : రైతుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా కే.సీ.ఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని, వారి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. 1.28 కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న వ్యవసాయ సహాయ సహకార పరపతి సంఘం నిర్మాణ పనులకు బుదవారం ఆయన శంకుస్థాపన చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చిరుమర్తి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం రైతుల బాగుకోసం రైతుభీమా, రైతుబంధు, 24గంటల ఉచిత విద్యుత్ పరఫరా లాంటి పథకాలను అమలు చేయడమే కాకుండా పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లను అందిస్తుందని అలాగే వృధ్ధులకు, వికలాంగులకు పింఛన్లు ఇస్తుందన్నారు. కాంగ్రేస్ నాయకులు 3గంటల కరెంట్ రైతులకు చాలంటూ వెటకారంగా వ్యాఖ్యలు చేయడం రైతాంగం గమనిస్తుందని, రాహూల్‌గాంధీ, సోనియాగాందీలు 6అంశాలపై ఇవ్వడం హాస్యాస్పదమైన విషయమని వారికి అవగాహన లేక కల్లబొల్లి మాటలతో రైతులను దగా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సంఘం భవన నిర్మాణపు పనులు 6నెలలోపు పూర్తి చేసుకోవాలని, ఇదే కాకుండా గోదాం నిర్మాణానికి నాబార్డు ద్వారా అవసరమయ్యే నిధులు మంజూరు చేయుస్తానన్నారు. గతంలో సి గ్రేడుగా ఉన్న రామన్నపేట సింగిల్విండో ప్రస్తుతం ఏ గ్రేడుకు రావడం అభినందనీయమని ఇదే రీతిలో రైతుల అభివృద్ధి కోసం పాలకవర్గం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, కార్యదర్శి జంగారెడ్డి, డైరెక్టర్‌లు కన్నెగంటి వెంకటేశ్వరాచారి, పైళ్ళ వెంకట్‌రెడ్డి, ఎం.పి.పి జ్యోతి, బీఆరెస్ మండల అద్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్, సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, గుత్తా నర్సిరెడ్డి, మెట్టు మహేంధర్‌రెడ్డి, ఎడ్ల మహేంధర్‌రెడ్డి, నాయకులు పున్న జగన్మోహన్, బొక్కా మాధవరెడ్డి, అంతటి రమేష్, బద్దుల రవి, పోచబోయిన మల్లేషం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే

చింతపల్లి,27సెప్టెంబర్, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం దెన్యతండాకు చెందిన కాంగ్రెస్ పార్టీనుండి తులచ్య నాయక్‌తోపాటు 60కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి రవీంద్రకుమార్ గులాబి కండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుదూ తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదన్నారు. గిరిజనుల సంక్షేమానికి,అభ్యున్నతికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. గిరిజనుల సంక్షేమ,అభివృద్ధికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు రమావత్ కొండల్‌నాయక్,బిసి సెల్ మండల అధ్యక్షుడు అండేకార అశోక్, కుంభం శ్రీశైలంగౌడ్, రమావత్ మాగత్యనాయక్, కొర్ర డిప్ల నాయక్, రవినాయక్, పాల్గొన్నారు.

## బంగారు నగల దొంగతనం

# కేసును చేదించిన పోలీసులు

పెద్దవూర, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



మండలంలోని సంగారం గ్రామంలో బంగారు నగలు దొంగతనం చేసిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నీరజ్‌కుమార్ తండ్రి దినేష్‌సింగ్ బీహార్ రాష్ట్రానికి చెందిన అతను గత నాలుగు నెలల నుండి పెద్దవూర మండలంలోని సుంకిశాల ప్రాజెక్టుకు సంబందించి హెచ్ఎండబ్ల్యూఎస్ కాలువ నందు జెసిబి హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. అతను నెలకు సంపాదించే రూ.8వేల జీతం సరిపోకపోతుండడంతో దొంగతనాలు చేసి డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో సంగారం గ్రామంలో బైరోజు భారతమ్మ అను ఆమె యొక్క ఇంటి వెనుక వైపు గల డోర్‌కు గల గొళ్లెంను తీసి ఇంట్లోకి వెళ్లి బీరువా తీసి అందులో గల బంగారంను దొంగిలించారని తెలిపారు. ఈ బంగారంను బుధవారం హైద్రాబాద్‌లో అమ్ముదామని అనుకుని సంగారం స్టేజ్ వద్ద బస్‌కోసం ఎదురు చేస్తుండగా అదే సమయంలో పోలీస్ వారి బండి ఇటు వైపు వస్తుండటంతో వారిని చేసి సదరు నీరజ్‌కుమార్ భయంతో పారిపోవడానికి ప్రయత్నం చేయగా పోలీస్ వారు వెంబడించి పట్టుకున్నారు. సదరు వ్యక్తిని రిమాండ్‌కు పంపామని తెలిపారు.

# ఎన్నికల ఏజెంట్లను నియమించాలి

**ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు**



చండూరు, 27సెప్టెంబర్, ప్రభాతవార్త: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులు ఎన్నికల ఏజెంట్లను నియమించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు అన్నారు. బుధవారం మునుగోడు నియోజకవర్గంలోని అన్ని పార్టీల అధ్యక్ష కార్యదర్శులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఏజెంట్లను నియమించాలని అన్నారు.దీనిద్వారా ద్వారా చనిపోయిన ఓటరు వివరాలు, తొలగింపు ,నమోదు అయిన ఓటు వివరాలుతెలుస్తాయన్నారు. కొత్తగా నమోదు అయిన ఓటరు వివరాలు,పాత ఓటరు లిస్టులను వారికి అందజేశారు.ఈ సమావేశంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి,ఆర్ఐ శేఖర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లి రావయ్యా ఓ బొజ్జ గణపయ్యా...!

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాల్లో 5 మున్సిపాలిటీ పరిధిల్లో శోభాయమానంగా గణేష్ నిమజ్జనం జరిగింది. సూర్యాపేట కార్యంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో వినాయక విగ్రహాల వద్ద నిమజ్జనం సందర్భంగా మంత్రి పూజల్లో పాల్గొన్నారు. జిల్లా రైస్‌మిల్లర్స్ అ సోసియేషన్ అధ్యక్షులు సోమనర్సయ్యఆర్థిక సహాకరంతో సూర్యాపేట పోస్టాఫీస్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద 6 వేలు లడ్డులను ఉచితంగా ప్రసాదం కింద భక్తులకు అందజేశారు. పట్టణంలో ప్రశాంతంగా నిమజ్జనం జరిగేందుకు ఎస్‌పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి పోలీసుబందోబస్తు ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల్లో 950 మంది పోలీసులను బందోబస్తులో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది. హెల్ప్‌లైన్ కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచారు. రత్నపురం వద్ద మూసి ప్రాజెక్టు, సూర్యాపేట మినీట్యాంక్ బండ్, మఠంపల్లి వద్ద కృష్ణా నది, కోదాడ పెద్ద చెరువులో వినాయక ప్రతిమలను నిమజ్జనం చేసే విధంగా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకున్నారు. రోడ్డుకు ఒక వైపే వాహనాలు వెళ్లే విధంగా చూశారు. సిసి టివిల ద్వారా శోభాయాత్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసుశాఖ 2490 విగ్రహాలను జిల్ల వ్యాప్తంగా ఏర్పాట్లు చేసుకునేందుకు అనుమతినిచ్చింది. ముందస్తుగానే ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని పోలీసులు ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. అందుకు అనుగుణంగానే నిమజ్జనాలు జరిగాయి. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ నీటి పారుదల రోడ్లు, భవనాలు, మెడికల్, పంచాయతీరాజ్ శాఖాధికారులు నిమజ్జన వేడుకల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేశారు. సూర్యాపేట పట్టణంలో మున్సిపల్ శాఖ



అధికారులు కూడా ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా స్పెషల్‌పార్టీ పోలీసు, డ్యాగ్‌స్క్వాడ్స్, బాంబ్ స్కాడ్స్, మహిలా పోలీసులు, టాస్క్‌పోర్స్, పింగర్ ప్రింగ్ టీమ్స్‌ను కూడా అందుబాటులో ఉంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. ప్రతి రూట్లో ప్రతిష్టమైన చర్యలు తీసుకునేలా కలెక్టర్ వెంకట్రావు వ్యవహరించారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. విద్యుత్ వైర్లు తగలకుండా నిమజ్జనం ప్రాంతాల్లో సంబంధిత శాఖాధికారులు చర్యలు చేపట్టారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూంకు ఫోన్ చేసేలా ఫోన్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచారు. ఏది ఏమైనప్పటికీ జిల్లా వ్యాప్తంగా నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేందుకు కలెక్టర్, జిల్లా ఎస్‌పి వివిధ శాఖ ల అధికారులు ప్రజాప్రతినిధులు ఎంతగానో కృషి చేశారు. నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్ల సహాయంతో విగ్రహాలను నీళ్లలో వదిలారు. తొమ్మిది రోజుల పాటు నవరాత్రులు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించి భక్తుల భగవంతుని కృపకు పాత్రులయ్యారు. జిల్లాలోని వివిధ గ్రామాల్లో, పట్టణాల్లో లడ్డు వేలం పాటలు కూడా నిర్వహించారు.

















## గంగమ్మ తల్లి ఒడిలోకి గణనాథుడు

### -కన్నుల పండుగగా భువనగిరిలో గణేష్ శోభాయాత్ర

### -గణనాథులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ



**భువనగిరి ప్రభాతవార్త:** అశేష భక్తుజనుల చేత నవరాత్రులు పూజలు అందుకుని భక్తుల ఆట పాటల మధ్య ఆబాల గోపాలం చిందుల వేయగా మీరు మెట్లు గొలిపే జిగేల్ మనీ దివ్య కాంతులు వెదజల్లుతుండగా గణనాథులు మండపాల నుంచి కదిలి శోభాయాత్రగా గంగమ్మ తల్లి ఒడిలోకి తరలి వెళ్లారు. వినాయక మండపాల వద్ద స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, డిసిపి రాజేష్ చంద్ర, ఏసీపీ వెంకటరెడ్డిలు పూజలు నిర్వహించగా గణనాథులు శోభాయాత్రకు బయలుదేరారు. జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంలో దాదాపు 200 గణేష్ విగ్రహాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. నిమజ్జనానికి ఒకరోజు ముందు గణనాథులను స్థానికక పెద్ద చెరువులో నిమజ్జనం చేఊయగా మిగతా గణనాథులను మంగళవారం అత్యంత వైభవపీతంగా కనుల పండుగగా నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ నలుమూలల నుండి విచ్చేసిన గణనాథులకు జగ్జీవన్ రామ్ చౌరస్తా లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి నిర్వాహకులను సన్మానించి మెమొంటోలను అందజేశారు. నిమజ్జనం జరిగే పెద్ద చెరువు వద్ద నాలుగు క్రేన్లను ఏర్పాటు చేసి నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాఉరు. చెరువు కట్ట లైట్ల మధ్య నిమజ్జనం అత్యంత ఆనంద ఉత్సాహాల మధ్య భక్తిశ్రద్ధలతో జరిగింది.ఎమ్మెల్యే పైళ్ల ఇతర నాయకులు బోటులో చెరువులో విహరించి గణనాథులను నిమజ్జనం చేశారు.











# వైభవంగా మట్టి గణపతి నిమజ్జనం ఉత్సవం

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

పట్టణంలోని రెడ్డికాలనీ కోదండరామాలయంలో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ఏర్పాటు చేసిన మట్టి గణపతి నిమజ్జన ఉత్సవాన్ని బుధవారం భక్తిశ్రద్ధల నడుమ, వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ మన తెలుగు రాష్ట్రాల్లో చాలా కొద్ది ప్రదేశాల్లో మాత్రమే ఈ విధంగా గణపతి నిమజ్జనం జరుగుతుందన్నారు. పంచామృతాలతో పసుపు కుంకుమలతో అభిషేకం చేస్తూ వినాయకుడిని గుడిలోనే నిమజ్జనం చేయడం చాలా బాగుందని, పర్యావరణ పరిరక్షణకు ఎంతోగానో దోహదపడుతుందన్నారు. యువత ఉత్సవాల్లో అత్యధిక సంఖ్యలో పాల్గొంటూ వినాయక చవితి పండుగను ఎంతో వైభవంగా చేయడంలో ముందుంటుందని, ఈ ఐకమత్యత వినాయక చవితితోనే సరిపెట్టకుండా నిత్యం పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకొని అందరికి అదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ గణేష్ ఉత్సవ



కమిటి అధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గార్లపాటి పండిత్‌రెడ్డి, పుట్ట దయాకర్‌రెడ్డి, గౌరు దయాకర్, రంగా శ్రీధర్, రవీందర్‌రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బండారు నరిసింహ, పైడిమర్రి సురేష్, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, నామిరెడ్డి రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తా

*మిర్యాలగూడ క్రైం,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షాల అధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి తన సంపూర్ణమద్దతు తెలియజేస్తున్నానని, త్వరలో మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ ఐటి శాఖమంత్రి కల్వకుంట్ల తారకరామారావు, ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి మిర్యాలగూడను జిల్లా ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామినిచ్చారు. అచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ సేవలు మరువలేనివని, తెలంగాణకు ఎనలేని సేవలను అందించారని, తొలి దశ మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం పాటుపడ్డారన్నారు.తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్‌బాపూజీ మంత్రి పదవిని వదిలి జలవిహార్‌లో ఉన్న తన కార్యాలయాన్ని ఉద్యమం కోసం ఉపయోగించిన మహానీయుడు బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ బిసి సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి మారం శ్రీనివాస్, నల్లగంతుల నాగభూషణం, తిరందాస్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాగూడ రూరల్: మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లక్ష్మణ్‌బాపూజీ ఎనలేని పోరాటం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఎపిఓ కళావతి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు చందర్‌నాయక్, జానకిరాములుయాదవ్, శ్రీకాంత్, అనిత, శ్రీనివాస్, టిఎలు రేణుక, పురుషోత్తం, సిబ్బంది కిరణ్, మౌనిక, నాగేంద్రచారి తదితరులు పాల ్గొన్నారు.'మి ర్యాలగూడను వెంటనే జిల్లా గా ఏర్పాటు చేయా అన్ని అర్హతలు ఉన్న మి ర్యా లగూడను వెంటనే జిల్లాగా ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ



మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ మిర్యాలగూడలో అన్ని రకాల వనరులు ఉన్నాయని, జిల్లాకు పూర్తి అర్హత కలిగి ఉందని పాలకుల నిర్లక్ష్యం కారణంగా జిల్లా కాకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కొండ లక్ష్మణ్‌బాపూజీ చేసిన సేవలు మరవలేని, నేటి తరానాకి స్ఫూర్తిదాయం, అయన అశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు, పాండు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నాం

*చింతలపాలెం 27 ప్రభాతవార్త*

కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా వేదికగా బిఆర్ఎస్ పార్టీపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఖండిస్తున్నామని ఎమ్మెల్యే సైదిరెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం కొత్తగూడెం గ్రామానికి చెందిన గుగులోతు హుస్సేన్, గుగులోత్ చందర్‌రావు పొలం బాట విషయంలో ఇద్దరు అన్నదమ్ములు కొట్టుకొని ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. ఈ ఘర్షణలో దురదృష్టవశాత్తు బుధవారం తెల్లవారుజామున గుగులోతు వాచ్యా(40) మరణించాడు. ఈ విషయాన్ని స్మరించుకుంటూ సమావేశంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయితే ఈ కుటుంబ సమస్య ఘర్షణను కూడా కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఘర్షణ పడిన ఇరువురు బిఆర్ఎస్ పార్టీ కుటుంబానికి చెందిన వారే కానీ చనిపోయిన వ్యక్తి కాంగ్రెస్ అని సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారాలు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారన్నారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డిని ఎదుర్కోలేక ఇంత నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని



అన్నారు. ఖబర్దార్ మీకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్నప్పుడు దివంగత రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను తగలబెట్టిన చరిత్ర గతంలో ప్రజలు మర్చిపోలేదని మీరు చేసే చిల్లర పనులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి శ్రీనివాసరావు, డిసిసిబి డైరెక్టర్ రంగచారి, కొత్తగూడెం సర్పంచ్ లక్యానాయక్, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరసింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు రామకోటిరెడ్డి, నాయకులు అమీర్‌సాబ్, మైబెల్లి, అంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, అమృ, పూర్ణచందర్‌రావు, శ్రీనివాస్ యాదవ్, రఫీ, నరేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నోటు పుస్తకాలు, ప్యాడ్ల పంపిణీ

*నేరేడుచర్ల టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రాజీవ్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సమస్యలను గుర్తించి 4వ వార్డు కౌన్సిలర్ షేక్ భాషా నోటు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు విరాళంగా ఇవ్వగా మున్సిపాల్టీ చైర్మెన్ చందమల్ల జయబాబు, కమిషనర్ శ్రీనివాసరెడ్డిలు పంపిణీ చేశారు. పాఠశాల పరిస్థితిని గమనించిన మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు నాలుగు కుర్చీలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్‌బాబు ఐదు కుర్చీలు విరాళంగా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లూరి సాయి, బిఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రాపోలు నవీన కుమార్, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, ఇంజమూరి రాజేష్,



మేనేజర్, అశోక్‌రెడ్డి, గోవింద్ గౌడ్, కోటి, సతీష్, వార్డు అధికారి షేక్ ఇమామ్, పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సరిత, అన్నపూర్ణ, అంగనివాడీ టీచర్ పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.




## కొండా లక్ష్మణ్ స్ఫూర్తితో యువత పనిచేయాలి

*త్రిపురారం,27సెప్టెంబర్,ప్రభాతవార్త:*



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు,తొలిదశ తెలంగాణ ఉధ్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజి స్ఫూర్తితో నేటి యువత పనిచేయాలని ఎంపిపి అనుముల పాండమ్మ అన్నారు.కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిదంగా తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో తహసీల్దార్ గాజుల ప్రమీల కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తెలంగాణ ఉధ్యమంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కొరకు మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య ఎంపిడివో అలివేలు మంగమ్మ, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఆర్ఐలు గుండెబోయిన సైదులు యాదవ్, వంగూరి ఘూన్సి కోఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్ , కార్యాలయ సిబ్బంది మాధవిలత, అనిఫా,పిట్టల నరసింహ, తదితరులు పాల్గొన్నారు అదేవిదంగా మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు,పలు గ్రామ పంచాయతీల్లో లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాబు జయంతి

*నేరేడుచర్ల టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా . ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య్ర కమంలో నియోజకవర్గ అధ్య క్షులు, గ్రంథాలయ చైర్మెన్ గుర్రం




మార్కండేయ, జిల్లా ఉపాధ్యక్షులు ముషం నర్సింహ, చెరుకుపల్లి నర్సింహ, రాష్ట్ర మహిళ నాయకురాలు నక్క రమాదేవి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి పుల్లారావు, ప్రధాన కార్యదర్శి యర్రమద యాదగిరి, సంఘం నాయకులు శ్రీను, గిరి, శేఖర్, యుగేందర్, ఉపేందర్, సత్యనారాయణ, సోమశేఖర్, ఉపేందర్, శంకర్, శివ, చంద్రం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పేద రోగులకు వరం..ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

*కొత్తగూడెం(మిర్యాలగూడరూరల్), సెప్టెంబర్ 27 ప్రభాతవార్త*

నిరుపేద కుటుంబాలకు చెందిన జబ్బు బారిన పడిన రోగులకు అర్థిక సహాయం అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదలకు ఎంతో వరమని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన వేముల ప్రవీణ్‌కు రూ.60వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల శ్రీలతవిక్టర్, వార్డు సభ్యులు రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పులి సంచరిస్తోందంటూ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు

మోతె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:
మండలంలో పులి సంచరిస్తోందంటూ సామాజిక మాధ్యమాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. చివ్వెంల మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో ఐదు రోజుల క్రితం పులి తిరుగుతోందనే సమాచారం కలకలం రేపిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మోతె మండలంఓని సిరికొండ, సర్వారం, మేకలపాటితండా, హుస్సేనాబాద్, పరిసరాల్లోని మిరప చేలల్లో జంట పులులు సంచరిస్తున్నాయని సామాజిక మాధ్యమాల్లో వార్తలు గుప్పుమంటున్నాయి. ఇక్కడి మిరపతోటల్లో అవి తిరిగిన అడుగులు ముద్రలు ఉన్నాయంటూ కొందరు పోటోలు తీసి వాట్సప్‌లో ఉంచారు. దీంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఈ కాలి గుర్తులను కొందరు పెద్దలు పిల్లి తోడేలు, కుక్కల అడుగులై ఉండవచ్చంటున్నారు. ఈ విషయంపై కొందరు రైతులు తాము పులిని చూడలేదని, మిరప తోటలో జంతువుకు సంబంధించిన అడుగు జాడలు ఉన్నా యన్నారు. విష యాన్ని అటవీశాఖక అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అవి తోడేలు కాలి గుర్తులై ఉంటాయని తెలిపారు. పు లికాలి ముద్రలు అలా ఉండ వన్నారు.



# ఆర్థికసాయం అందజేత

మోతె, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



మండల పరిదిలోని హుస్సేనాబాద్ గ్రామానికి చెందిన శాగంటి నాగరాజు, అమని దంపతుల 11 నెలల కుమారుడు శాగంటి నాని ఆనారోగ్యంతో ఖమ్మం జనని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నాగరాజు ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తుండగా విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్ ట్రస్ట్ కోదాడ, మెగా బ్లడ్ డోనేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కస్తూరి సురేష్, జనసేన పార్టీ చిలుకూరు మండల అధ్యక్షులు సిద్దేల అంజిబాబులు రూ. 23500 రూపాయలు బుధవారం ఆసుపత్రిలో బాదితులకు అందజేశారు. వారి వెంట మదర్ థెరిస్సా వ్యవస్తాపకులు జానీ బాయ్ ఉన్నారు. ఈ సందర్భంగా కస్తూరి సురేష్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం కోసం సహకరించిన జనసేక కోదాడ నియోజకవర్గ అద్యక్షులు కుడుముల ప్రశాంత్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని సర్పంచ్ మీసాల రమణ దేవయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని అన్నారం బ్రిడ్జి గ్రామంలో ఎస్సీ కాలనీలో గ్రామశాఖ అద్యక్షులు మీసాల ఇంగయ్య కలమ్మ దంపతుల ఆద్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యగ్గడి మురళి, ముదిగొండ వీరస్వామి, మేకల అంతయ్య, నకిరేకంటి వెంకటయ్య, మేకపోతుల నరేందర్, నకిరేకంటి ప్రభాకర్, లక్కపాక దేవయ్య, పొడపంగి సైదులు, విగ్నేష్, మీసాల గౌతమ్, గోపి, విజయ్, పృద్వి, శ్రీరాం, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

త్రిపురారం,27సెప్టెంబర్,ప్రభాతవార్త:
గణేష్ నవరాత్రి ఉత్సవాలలలో భాగంగా మండలంలోని వివిద గ్రామాలలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ కైకూరి వీర శేఖర్ కోరారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 60వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు వాటిలో 35 ఇప్పటి వరకు నిమజ్జనం చేయగా, మిగిలిన వాటిని నిమజ్జనం చేసే సమయంలో పోలీస్ శాఖ సూచనలు పాటించాలని,డిజెలకు అనుమతి లేదని అన్నారు.ట్రాఫిక్ అంత ౕరా యం కలు గకు ండా,శాం తిబ ౖద్రతలకు విఘ ాతం కలిగి ంచకుండా సహనంతో శాం తియుతంగా ఈ వేడుకులను నిర్వ హించేలా నిర్వాహకులు చూడా లన్నారు. పలు గ్రామాలలో ఏర్పా టు చేసిన వినాయక విగ్రహాలను సందర్శించి నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండపాలు నిమజ్జన ఊరేగింపు కార్యక్రమాలలో విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తగా ఉండాలని ,అసాంఘిక శక్తులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.



# ఘనంగా వినాయకచవితి వేడుకలు

త్రిపురారం,27సెప్టెంబర్,ప్రభాతవార్త:
గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని రామాలయంవీధి, ఇందిరమ్మ కాలనీ తదితర ప్రాంతాలలో కొలువైన గణనాథుడికి ఎంపిపి అనుముల పాండమ్మ,శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రఎడినడ కవిత దంపతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని లోకకళ్యార్థం మానవాళి మనుగడకు వారికి సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ,పాడిపంటలతో ఎలాంటి విఘ్నాలు లేకుండా చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలోభక్తులకు మహాన్నదాన ప్రసాద వితరణ నిర్వహించారు. అంతకుముందు నిర్వాహకులు వారిని ఘనంగా సన్మానించారు. అన్నదాన కార్యక్రమంలో బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఇందిరమ్మ కాలనీలో జరిగి విఘ్నేశ్వరుడి వేడుకలలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కోలాటాలు, నృత్యాలతో నిర్వాహకులు



ఆనంతోత్సాహాల మద్య ఘన స్వాగతం పలికి సన్మానించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి దీవెలనలతో ప్రజలు సుఖ శాంతులతో,సిరి సంపదలతోఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడినడ, రాష్ట్ర నాయకులు మార్తి భారత్‌రెడ్డి, అనంతరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి,రాంరెడ్డి, అజయ్ వర్మ, పలువురు నాయకులు, భక్తులుతదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:
అన్నదానం మహాదానమని సర్పంచ్ మామిడి వెంకన్నగౌడ్ అన్నారు. లింగాల గ్రామంలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా . గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాయకులు, కమిటీ సభ్యులు మజ్జిగపు నర్సిరెడ్డి, నల్లపు అంజయ్య, గార్లపాటి వెంక ౕట రామిరెడ్డి, మల్లెపల్లి దుంగ్గారావు, వెంకట్‌రెడ్డి, సత్య నారాయణరెడ్డి, మహిళలు ముదిగొంగ ప్రమీల, మామిడి నాగమణి, శ్రీలత, కవిత, పుల్లమ్మ, రాములమ్మ, సంధ్య పాల్గొన్నారు.






# మానవాళికి మహోపదేశం భగవద్గీత

ఆలేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



మానవాళికి మహోపదేశం భగద్గీత అని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆలేరు మండల కేంద్రం శారజీపేట గ్రామంలో గట్టు నర్మదా వేణుగోపాలచార్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై భారతదేశంలో మొట్టమొదటి గీత స్థూపా మును ప్రారంభోత్సవం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బండ పద్మ, పర్వతాలు, బీఆర్‌ఎస్ పట్టణ సెక్రటరీ జెనరల్ రచ్చ రామ్, నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కోరుకోపుల కిష్టయ్య, సముద్రాల కుమార్, జంపాల సత్యనారాయణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం: ప్రభుత్వ విప్

ఆలేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, ఆడెపు బాలస్వామి, మాజీ సర్పంచ్ దాసీ సంతోష్, మురళి, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేష్, జంపాల దశరథ, బింగి నర్సింహులు, రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికీ ఆదర్శ: హరిశంకర్‌గౌడ్

ఆలేరు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:
కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికి ఆదర్శప్రాయం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఆచార్యకొండ లక్ష్మణ్ బాబుజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆలేరు పట్టణ బీజేపీ అద్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా కార్యదర్శి శ్రీమతి సముద్రాల కల్పన, పట్టణ కౌన్సిలర్ సంగు భూపతి, బోమ్మలరామరాం మండల బీజేపీ అధ్యక్షులు జెగ్గర్ల ఆనంద్‌గౌడ్, నాయకులు బందెల సుభాష్, కటకం రాజు, సుదగాని ఉదయ్‌కిరణ్‌గౌడ్, పత్తిరాములు, పూల హన్మంతు, ముట బాలరాజు, మహిళ మోర్చా నాయకురాలు చింతికింది కీర్తి, విజయలక్ష్మి, పాల్గొన్నారు.



# నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్న చేరికలు

**-కమలహస్తాలకు స్వస్తి .. గులాబీతోనే దోస్తీ**

**-సత్ఫలితాలిస్తున్న గొంగిడి వ్యూహాలు**



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
ఆలేరు నియోజకవర్గంలో గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిల వ్యూహాలు సత్ఫలితాలిస్తున్నాయనే చెప్పాలి. గత కొన్ని రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమంది కాంగ్రెస్, బీజేపీలకు స్వస్తి పలికి బీఆర్ఎస్ పార్టీతో దోస్తీ పెట్టుకుంటున్నారు. తాజాగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో గొంగిడి నిలయంలో యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామంకు చెందిన 300ల నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు బాబుపేట గ్రామం నుండి ఆరే రాజుగౌడ్, పంజాల ఉపేందర్, పంజాల శ్రీశైలం, ఎండీ చాన్‌పాషా, రాఘవపురం గ్రామం నుండి కరికే బీరయ్య, గౌడ సిద్దిరాజు, మద్దెల సురేష్, ఆర్య మహేశ్వర్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కారె వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామ్‌రెడ్డి, కసావ్ శ్రీనివాస్‌గౌడ్, కుండే పద్మనరసయ్య, గంగుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాంప్రసాద్, సర్పంచ్ వరిధి సంతోష్‌తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సన్నహకం



భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:
మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో రజక సంఘం నేతృత్వంలో ఇండో ఇన్ఫ్రా డెవలపర్స్ సిడిఓ, ఎస్కేస్పీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పాలెం శివకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సన్నాహం మొదలయ్యింది. ఈ మేరకు బుధవారం రజక సంఘం ప్రతినిధులకు విగ్రహ ఏర్పాటుకు శివ కృష్ణ గౌడ్ అడ్వాన్స్ అమౌంట్ అందజేశారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని సాహసాన్ని ప్రదర్శించిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఇంద్రియాలలో తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలను తమ ఫౌండేషన్ ద్వారా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇంద్రియాల గ్రామ అభివృద్ధిలో తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కేపి ఫౌండేషన్ ప్రతినిధులు చింతల రామకృష్ణ, సైదుగాని స్వామి, పైళ్ల మహేష్, రజక సంఘం అధ్యక్షుడు పెద్దిరెడ్డి గోపాల్, ప్రతినిధులు చింతల ఉపేందర్, పెద్దిరెడ్డి వెంకటేష్, పెద్దిరెడ్డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర



తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగులకు 17వ రోజు సమ్మె సందర్భంగా సంఘీభావం తెలియజేసి, వారికి మద్దతుగా తుర్కపల్లి మండల కేంద్రం నుండి వెంకటాపురం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రకు మద్దతుగా రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జ్యోతి, శ్యామల, పి.సునీత, స్వరూప, కే.సుజిత, లావణ్య, రజిని, భాగ్య, స్వప్న, క్రాంతి, జ్ఞానేశ్వరి, పరమేశ్వరి, బాలమణి, రమ్య, అనిత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మోటకొండూర్ ప్రభాతవార్త:



ఆలేరు నియోకవర్గ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి పట్టణ యూత్ అధ్యక్షులుగా బొట్ల మహేష్, విద్యార్థి విభాగం అధ్యక్షులు బొట్ల ప్రశాంత్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు గంధమల్ల మధు, కిమిటీ విభాగాల అధ్యక్షులకు బలోపేతం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భూమండ్ల సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నల్ల జహంగీర్, నియోజకవర్గ యూత్ కోశాధికారి క్యాసగల్ల శ్రీకాంత్, ఎలేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగే మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోలగాని మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో గణనాధునికి లక్ష గరికకతో అర్చన

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాధుడు ఆర్యవైశ్య మహిళలచే లక్ష గరిక అర్చన అందుకున్నాడు. బుధవారం మార్త జగదీశ్వర్ జయశ్రీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు రోజు ఆర్యవైశ్య మహిళలు లక్ష గరికతో ప్రత్యేకంగా అర్చన చేశారు. మంగళహారతులతో స్వామివారిని కొలిచి లోక క్షేమాన్ని కోరారు. సామూహిక పారాయణం చేశారు. అనంతరం ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పుల్లూరు ఉపేందర్ సూర్య, కళ దంపతుల దాతృత్వంతో అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.






## పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అనిల్‌కుమార్‌రెడ్డి



వలిగొండ, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో.చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కాంగ్రెస్ పార్టీ మాజీ భువనగిరి జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. అనిల్ కుమార్‌రెడ్డి పుష్పగుచ్ఛాన్ని పొంగులేటిని శ్రీనివాసరెడ్డికు అందజేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
యాదగిరిగుట్ట సీఐ రమేష్ యాదగిరిగుట్టలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మరకు ఆయన తెలిపిన వివరాల ప్రకారం .. మృతిచెందిన వ్యక్తి ఈ నెల 25వ తేదీన సాయంత్రం 4.40 నిమిషాలకు యాదగిరిగుట్టలోని కళ్యాణకట్ట దగ్గర గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా 108లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. తరువాత అదే రోజు రాత్రి 11.30 నిమిషాలకు చనిపోయారనే విషయం డాక్టర్లు నిర్ధారించారు. ఇతని పొడువు సుమారు 5.6 ఎత్తు, వయస్సు సుమారు 40-45 సంవత్సరాల మధ్య ఉంటుందని, ఇట్టి వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిస్తే యాదగిరిగుట్ట పోలీసు స్టేషన్‌కు తెలియజేయాల్సిందిగా తెలిపారు.



## శ్రీమత్సగిరిలక్ష్మీనరసింహాస్వామి వారి హుండీ ఆదాయం రూ.4,46,343లు

వలిగొండ, ప్రభాతవార్త :
వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి దేవస్థానంలో బుధ వారం కార్యనిర్వహణాధికారి ఎస్.మోహన్‌బాబు గ్రేడ్ -1 ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు మాట్లాడుతూ దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ విప్పి లెక్కింగా 53 రోజులకు గాను రూ.4,46,343లు సమకూరిందని, తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ భువనగిరి డివిజన్ పరిశీలకులు బి.సుమతి, అర్చకులు, సిబ్బంది, భక్తులు, కెనరా బ్యాంకు మేనేజర్ సురేష్‌బాబు, ఫీల్డ్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.



## తుర్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా వినాయక నిమజ్జనం



తుర్కపల్లి ప్రభాతవార్త:
అనకాపల్లి మండల కేంద్రంలో బుధవారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. రాజాపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహా స్వామి కోలాటం బృందంచే కోలాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కోలాట బృందం సభ్యులు గడ్డం ప్రశాంత్, ప్రదీప్ నిర్వహించారు. వినాయక నిర్వహణ కమిటీ సభ్యులు కళాప్పం జగదీష్, ఆకుల వెంకటేష్,వేణుగోపాల్, బృందం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గణేష్ శోభయాత్ర

నేరేడుచర్ల టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలోని ఎస్ఆర్కె అపార్ట్‌మెంట్ గణపతి తృతీయ వార్షికోత్సవ శోభయాత్రను బుధవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా గణపతిని వేద పండితులచే వేద మంత్రాలతో పూజలు నిర్వహించి నేడు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో పూలమాలలతో అలంకరించి కోలాటాలతో బాణాసంచా కాలుస్తు వీధివీధిన నృత్యాలు చేస్తు ఊరేగింపు చేసి అనంతరం కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. మొదట వేలంపాటలో లడ్డును స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త



రాసంశెట్టి రాంబాబు 37100రూపాయలకు కరెన్సీ దండ నాలుగువేల రూపాయలకు కలశం అరిబండి కిరణ్ 10600రూపాయలకు శోభయాత్ర ప్రా రంభించే తొలి కొబ్బరికాయ భువనగిరి అంజయ్య, 4వేల 6వందల రూపాయలకు, వ స్త్రాలు చిత్తనూరి రామకృష్ణ 4వేల 100 రూపాయలకు, హుండి సుంకరి క్రాంతికుమార్ 6వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈశోభయాత్రలో ఉత్సవ కమిటి అధ్యక్షులు కందిబండ హరిప్రసాద్, కమిటి అధ్యక్షులు భువనగిరి అంజయ్య, కమిటి సభ్యులు సుంకరి క్రాంతికుమార్, రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, అరిబండి కిరణ్‌కుమార్, రావులపల్లి రోశయ్య, ఈగ శ్రీనివాసరావు, రాసం శెట్టి రాంబాబు, ఒరుగంటి భాస్కర్, నీలా శ్రీనివాస్, వేము నరేందర్, శ్రీరాం సత్యనారాయణ, అరిబండి వెంకటేశ్వరరావు, వీరయ్య, రామోజి, ఆదినారాయణ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోటుపుస్తకాలు, ప్యాడ్‌ల పంపిణి

నేరేడుచర్ల టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించిన నాలుగవ వార్డు కౌన్సిలర్ షేక్ పాషా నోటుపుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్‌లు విరాళంగా ఇవ్వగా బుధవారం మున్సిపల్ ఛైర్మన్ చందమళ్ల జయబాబు, కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిలు పంపిణి చేశారు. పాఠశాల పరిస్థితి ని గమనించిన ఛైర్మన్ జయబాబు నాలుగు కుర్చీలు మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు 5 కర్చీలు విరాళంగా అందిస్తామని హామి ఇచ్చారు. కార్య క్రమంలో కౌన్సిలర్



తాళ్లూరు సాయి, బిఎస్‌పి జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మాజి సర్పంచు ఆకారపు వెంకటేశ్వర్లు, నాయకులు ఇంజమూరి రాజేష్, గోవింద్‌గౌడ్, కోటి, సతీష్, వార్డు అధికారి షేక్ ఇమామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, అంగన్‌వాడీ టీచర్ పాపమ్మ పాల్గొన్నారు.

# నిమజ్జన కేంద్రాలవద్ద ఎస్పీ, అధనపు ఎస్పీ, సిఐలు,ఎస్ఐల, బందోబస్తు

సూర్యాపేట,సెప్టెంబర్27(ప్రభాతవార్త;

గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలలో పోలీసు భాగస్వామ్యమై విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఐపీఎస్ సూచించారు. ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు ఉత్సవాలను అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని ఇతరుల మనోభావాలకు ఇబ్బంది కలిగించవద్దు.జిల్లా కేంద్రంలో గణేష్ నిమర్జనం కార్యక్రమానికి సంబంధించి పోలీసు సిబ్బందికి ఎస్పీ ఈరోజు విధుల నిర్వహణపై సలహాలు సూచనలను అందజేసినారు. ఉత్సవాల నిర్వహణకు సిబ్బంది రక్షణ కల్పిస్తూ రెగ్యులేట్ మాత్రమే



చేయాలి, ఉత్సవంలో భాగస్వామ్యమై ఎదురు నిర్వహించాలని సూచించారు. ఉత్సవ కమిటీలకు ఉత్సవంలో పాల్గొనే వారికి ఆటంకం కలగకుండా చూడడం మన ముఖ్య విధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు డివిజన్ డిఎస్పి నాగభూషణం పట్టణ సిఐ రాజశేఖరు., సిఐలు,ఎస్ఐలు, బందోబస్తు నిర్వహణ సిబ్బంది ఉన్నారు.

# మోత్కూరును డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

గుండాల ప్రభాతవార్త:

మోత్కూర్ మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయ్యాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఈ మేరకు గుండాల తహసిల్దార్ కార్యాలయంలో డిటికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. నాడు రామన్నపేట, నేడు తుంగతుర్తి నియోజకవర్గంలో పెద్ద మండలమైన మోత్కూరు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంత్యంత వెనుకబడిపోయిన మోత్కూరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయావల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఇక్కడ రెవెన్యూ డివిజన్ లేకపోవడం వల్ల మండలంఒలని లక్ష్మీదేవి కాల్వ గ్రామ ప్రజలు జిల్లా కేంద్రమైన యాదాద్రి భువనగిరి వెళ్లాలంటే సుమారుగా 70 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, తద్వారా ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. మోత్కూరును రెవెనూన్య డివిజన్ ఏర్పాటు చేసినట్లైతే మోత్కూరుతో పాటు గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు, మోటకొండూరును ఆలేరు రెవెన్యూ డివిజన్ కాకుండా ఆలేరును చేసే కుట్ర జరుగుతుందని, అదే జరిగితే ఆందోళన త్రీవతరం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు షర్పొద్దీన్, జిల్లా నాయకులు నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు చంచు వెంకటేష్ బిక్షపతి, మహ్మద్ ఖలీమ్, వెంకన్న, రామచంద్రు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులుగా అనంతుల నవీన్ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు యేల్లంల సంజీవ రెడ్డి పాల్గొని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండలంలోన్పితి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం మోటకొండూర్ పట్టణ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలోని దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వారు పాల్గొని ప్రత్యేక గణపతి పూజలు నిర్వహించారు. మోటకొండూరు యూత్ కాంగ్రెస్ మనండల నాయకులు బుగ్గ శ్రీనివాస్, ప్రతి కంఠం గౌతమ్ రాజ్, జంపాల నాగచందర్, వట్టిపల్లి మధు, భూమండ్ల మహేష, భూమండ్ల మధు, దరిపెల్లి బాలకృష్ణ, మానేగళ్ళ శ్రీకాంత్, పల్లపు పవన్, ఏకు సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# వైభవంగా గణేష్ శోభయాత్ర

నేరేడుచర్ల టౌన్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని ఎస్ఆర్కె అపా ర్టుమెంట్ గణపతి తృతీయ వార్షికోత్సవ శోభయాత్రను బుధవారం సాయంత్రం వైభవంగా సాంప్రదాయ సిద్దంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. గత తొమ్మది రోజులుగా గణపతిని వేద పండితులచే వేద మంత్రాలతో పూజలు నిర్వహించి నేడు ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో పూలమాలతో అలంకరించి కోలాటాలతో బాణసంచా కాలుస్తూ వీధి వీధిన నృత్యాలు చేస్తూ ఊరేగింపు చేసి కృష్ణ నదిలో నిమజ్జనం చేశారు. మొదట నిర్వహించిన వేలం పాటలో లడ్డును స్థానిక ప్రముఖ వ్యాపారవేత్త రాసంశెట్టి రాంబాబు 37,100 రూపాయలకు వేలం పాట ద్వారా కైవసం చేసుకున్నారు. స్వామివారి కలశం రూ.10,600 ఆరి బండి కిరణ్‌కుమార్ శోభయాత్ర ప్రారంభించే తొలి కొబ్బరికాయ, భువనగిరి అంజయ్య 4,600 రూపాయలకు వస్త్రాలు, చిత్తనూరు రామకృష్ణ 4,100 రూపాయలకు, అలంకరించిన కరెన్సీ దండా రాసంశెట్టి రాంబాబు 4000 రూపాయలకు, హుండీ సుంకర క్రాంతి కుమార్ రూ.6000 వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. ఈ శోభయాత్రలో ఎస్ఆర్కె గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కందిబండ హరిప్రసాద్, ఎస్ఆర్కె రెసిడెన్సి కమిటీ అధ్యక్షుడు భువనగిరి అంజయ్య, కమిటీ సభ్యులు సుంకర క్రాంతి కుమార్, రాచకొండ శ్రీనివాసరావు, అరిబండి కిరణ్‌కుమార్, రావులపల్లి రోషయ్య, కొత్తా లక్ష్మణ్, రాంబాబు, శ్రీనివాసరావు, భాస్కర్, నీలా శ్రీనివాస్, శ్రీరామ్, సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రావు, ఆదినారాయణ, రామోజీ, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి దేవాలయ హుండీ ఆదాయం లెక్కింపు


మఠంపల్లి 27 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మఠంపల్లి లక్ష్మినరసింహ్మ స్వామి హుండీ ఆదాయం బుధవారం లెక్కి ంచారు. హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారులుగా దేవాదాయ ధర్మదాయ శాఖ పర్యవేక్షణ అధికారి మహేందర్‌కుమార్, మిర్యాలగూడ డివిజన్ ఇన్స్‌ఫెక్టర్ రమేష్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగినట్ల ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావ్, విజయ్‌కుమార్ ఆలయ నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ తెలిపారు. ఆలయ ప్రధాన హుండీల ద్వారా 16 లక్షల 48 వేల 480 రూపాయలు అన్నదాన హుండీ ద్వారా ఒక లక్ష 6 వేల 480 రూపాయలు, రెండు హుండీల ద్వారా 17 లక్షల 54 వేల 845 రూపాయలు భక్తులు కానుకల రూపంలో స్వామివారికి సమర్పించినట్లు వారు తెలిపారు. శ్రీసాయి సేవా సంఘం వారు 60 మంది హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, కంబాల రామయ్య, కొండల్‌రెడ్డి, కామేశ్వరమ్మ, శ్రీనివాస్, కోటిరెడ్డి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి


భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పోచంపల్లి పురపాలక పరిధిలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు . అనంతరం టియు ఎఫ్ఐడిసి నిధులు రూ.2కోట్ల వ్యయంతో మంజూరి కాబడిన మోడర్న్ దోభీ ఘాట్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ కె.నర్సింహా రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, సామల మల్లారెడ్డి, భోగ భానుమతి, దేవరాయ కుమార్, కో ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*నాగారం 27 ప్రభాతవార్త*



పంచాయతీరాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న 1619 ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పే స్కేలు వర్తింపజేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఈ పంచాయతీ ఆపరేటర్ల సంఘం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చింతల సురేష్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం ఎంపిపి కూరం మణి వెంకన్నకు సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ల పాత్ర కీలకమైందని ప్రభుత్వానికి కావాల్సిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ద్వారా ఎప్పటికప్పుడు అందజేయడంలో ఆపరేటర్లు ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించి ఈపిసిఐలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించి పే స్కేలు అమలు చేయకుంటే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఆయన వెంట గుంటకండ్ల రాధిక తదితరులు ఉన్నారు.

## అఖిలపక్షాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

*జాజిరెడ్డిగూడెం 27 ప్రభాతవార్త*



వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి, గొర్రెల డీడీలు కట్టిన యాదవులకు గొర్రెల పంపిణీ చేయాలని దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన నిరుపేదలకు అందించాలని కోరుతూ అఖిల పక్షాల ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం యాదవులు గొర్రెల డీడీలు కట్టిన నేటికి గొర్రెల పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆరు నెలలు గడుస్తున్న ఆదుకోకపోవడం రైతుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్, ఎంసిపిఐయు నియోజకవర్గ ఇన్‌చార్జి ఈదుల వీర పాపయ్య, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పోలెబోయిన కిరణ్‌కుమార్, నాయకులు శిగ వెంకన్న, సైదులు, వడకాల బయన్న తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో జోరుగా మద్యం అమ్మకాలు

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని దాబాలు బెల్ట్ షాపులలో బుధవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. అయిన తిరుమలగిరిలో బెల్ట్ షాపులు దాబాలలో మద్యం దుకాణం తలపిస్తున్న విధంగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఇంత పెద్ద ఎత్తున మద్యం అమ్మకాలు జరుగుతున్నప్పటికి అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ పక్క మద్యం దుకాణాలు బంద్ మరోపక్క బెల్టు షాపులలో జోరుగా అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం ఏం చేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇలాంటి సమయంలోనైన ఇలాంటి అక్రమ మద్యం అమ్మకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్రమ కేసులకు ఊరుకునే ప్రసక్తే లేదు


*అడ్డగూడూరు 27 ప్రభాతవార్త*



కాంగ్రెస్ కార్యకర్తలను బెదిరిస్తూ పోలీసులు అక్రమ కేసులు పెడితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిపాటి యుగంధర్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి, రవిందర్‌రావు, పాండు, రమేష్, లక్ష్మయ్య, మల్లేష్‌నాగరాజు, బీష్మారెడ్డి, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకు ఘననివాళులు

*భువనగిరి, ప్రభాతవార్త :*



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్రం కోసం రాజీలేని పోరాటాన్ని నడిపిన ఏకైక వ్యక్తి అని అన్నారు. నిజాం వ్యతిరేక ఉద్యమంలోను తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలోను చురుకుగా పాల్గొన్నారని నివాళులర్పించారు. భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సత్యనారాయణ, బీబీనగర్ మండల పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు వెల్దుర్తి రఘునాథ్, అధికారులు, పాల్గొన్నారు.

# ఘనంగా గణేషుని శోభయాత్ర

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గణేషుని శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. మండలాల్లోని గ్రామాలలో గణపతి నవరాత్రులు పూజలు చేసి బుధవారం నాడు భక్తులు నిమజ్జనం చేస్తున్నారు. వివిధ గ్రామాలల్లో గణపతి బప్పా మోరియా అడ్డు మిఠాయి జోరియా అంటూ సందడితో కోలాటం కోలాహలంగా భజనలు, కీర్తనలతో ఊరేగింపుగా వెళ్లి చెరువుల కుంటల వద్ద గ్రామపంచాయతీ, మున్సిపాల్టీ వారు ఏర్పాటు చేసిన స్థలాల వద్ద వినాయకులను నిమజ్జనం చేశారు. వెళ్లి రావయ్యా అంటూ వెళ్లి రా గణపయ్య అంటూ వీడ్కోలు పలికారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు పడి పంటలు పండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని గణపయ్యను వేడుకున్నారు.

## 29న వంద పడకల ఏరియా ఆసుపత్రికి శంకుస్థాపన

*అడ్డగూడూరు 27 ప్రభాతవార్త*



తుంగతుర్తి మండల కేంద్రంలో 100 పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించనున్నారని బుధవారం అడ్డగూడూరు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 29న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేస్తారని ఆయన తెలిపారు. మంత్రి జగదీశ్వర్‌రెడ్డి చొరవతో స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కృషితో సిఎం కెసిఆర్ ఆసుపత్రి మంజూరు చేశారని అన్నారు. శంకుస్థాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి జ్యోతి అయోధ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి




## తెలంగాణ పోరాట యోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

*జాజిరెడ్డిగూడెం 27 ప్రభాతవార్త*



స్వతంత్ర సమర యోధులు, తెలంగాణ పోరాట యోధులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ నవీన్, మల్లేష్, ఈసి నాగేష్, సిఓ సుధీర్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు సంతోష్, నవీన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద తిరుమలగిరి మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల చేనేత సంఘం సమన్వయకర్త వంగరి బ్రహ్మం, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ సమాజ సేవ కోసం అంకితమైన పని చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మహేశ్వరం జయచందర్, దుస్సా రాంమూర్తి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మద్దూరి రాములు, లక్ష్మయ్య, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గంజి ప్రవీణ్, సీనియర్ సంఘ నాయకులు మురళి, మల్లయ్య, సోమకృష్ణవెంకటయ్య, కోటయ్య, కృష్ణమూర్తి, శంకరయ్య, రవి, కిషన్, శేఖర్, ఉపేందర్, వెంకన్న, రాములు, శ్రీనివాస్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కిట్ అందజేత

*తిరుమలగిరి 27 ప్రభాతవార్త*



మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెలిశాల గ్రామానికి చెందిన షేక్ బిబికి డాక్టర్ మల్లెల వందన కెసిఆర్ కిట్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా ప్రసవమైతే కెసిఆర్ కిట్ అందజేస్తామని తెలిపారు. ఆడబిడ్డ పుడితే కెసిఆర్ కిట్‌తో పాటు దశల వారీగా 13 వేలు, మగ బిడ్డ పుడితే 12 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. సిహెచ్ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, స్టాఫ్ నర్స్ సుభద్ర, నర్సింహ్మారెడ్డి, నవకాంత్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**...నెల్లికంటి సత్యం**

*చండూరు,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నరసింహ భవనంలో నిర్వహించిన మునుగోడునియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గృహలక్ష్మినమ పథకంతోపాటు త అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైనవారికి కేటాయించకుండా కేవలం బిఆర్ఎస్ పార్టీ వారికే కేటాయిస్తున్నారని ఆరోపించారు.లక్ష రూపాయల రుణమాఫీ నేటివరకు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఐ పోరాటాలు చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుండి సిపిఐ బరిలో ఉంటుందని తెలిపారు.



సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బచ్చనోని గాలయ్య, అంజయ్యచారి, బొల్లూరి నరసింహ, గురిజ రామచంద్రం, గిరి రమ, నలపరాజు సతీష్‌కుమార్, ఈదుల భిక్షంరెడ్డి, చాపల శ్రీను, బూడిద సురేష్,తదితరులు పాల్గొన్నారు.




## కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

*మర్రిగూడ,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె బుధవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నక్క గిరి మహారాజ్‌లు సమ్మెలో పాల్గొని మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌ల సాధనకోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె న్యాయమైనదని అన్నారు. సమానపనికి సమాన వేతనం ఇవాలన్నారు. కనీస వేతనం 26వేలు, ఉద్యోగభద్రత, ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలని, బిఎల్వో డ్యూటీలురద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేనిఎడల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలను దిగ్భంధం చేస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటయ్య, ఊరుపక్క సాయి కుమార్,ధర్మసమాజ్ పార్టీ మండల నాయకులు నక్కగిరి, నక్క లక్ష్మణ్ మహారాజ్, అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్ మండల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శోభ, రజిత, శోభారాణి, సువర్ణ,జయశ్రీ, శారద, ఉమాదేవి, సరళ, నేర్లకంటి మంగమ్మ, సిల్వేరు లక్ష్మి, రమావత్ సుగుణ, విఘ్నేశ్వరి, అనంతలక్ష్మి, ఎండి షబాని,భాగ్య, పూల యాదయ్య,పాల్గొన్నారు.


## బీబీనగర్ చెరువును పరిరక్షించాలని ఎయిమ్స్ డైరెక్టర్‌కు వినతి

*బీబీనగర్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*

బీబీనగర్ ఎయిమ్స్ నుంచి వెలువడే కాలుష్యం నుంచి బీబీనగర్ పెద్ద చెరువు కాలుష్యమయం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్ ఎయిమ్స్ డైరెక్టర్‌కు బుధవారం విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల నుంచి బీబీనగర్ చెరువు నుంచి అనేక మంది రైతులు వ్యవసాయ సాగు కోసం, గ్రామ ప్రజలు తాగునీటి అవసరాల కోసం, మత్స్య కార్మికులకు చెరువు ఎంతగానో దోహదపడేదన్నారు. సుమారు 200 ఎకరాల్లో హాస్పత్రి, కాలేజీ, క్వార్టర్స్ ను నిర్మించారు. చెరువు పై భాగంలో ఉన్న ఎయిమ్స్ నుంచి భవిష్యత్తులో వెలువడే అత్యంత విష పదార్థాలు చెరువులోకి వచ్చే అవకాశం ఉందని, అలా కాకుండా ఎయిమ్స్‌లో ఇటిపి, ఎస్‌టిపి ప్లాంట్లను ఏఆర్పాటు చేసి శుద్ధి చేసిన నీటిని బయటకు విడుదల చేయాలని ఆయన కోరారు.

## కొండమడుగులో మన ఊరు మన బడి

*బీబీనగర్, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగులోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు.. మన బడి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజన శాల, డైనింగ్ హాల్, వాష్ రూమ్స్ మరమ్మత్తులకు రూ.29.50 లక్షలను ప్రభుత్వం నుంచి మంజూరు అయినట్లు సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి, ఇంచార్జీ హెచ్ఎం చందా రమేష్, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, ఎస్ఎంసి చైర్మన్ రాజమల్లేశం, పెంటయ్య, సంజీవరెడ్డి, చంద్రశేఖర్, వార్డు సభ్యులు, ఎస్ఎంసి సభ్యులు తదితరులున్నారు.

## పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి

*చిట్యాల, సెప్టెంబర్ 27,(ప్రభాతవార్త):*



పట్టణంలో పలుకుల సంఘాల కమ్యూనిటీ భవనాల స్థలాలను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి పరిశీలించారు. గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పలుకుల సంఘాల భవన నిర్మాణ శంకు స్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, స్థానిక కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు జిట్ట బొందయ్య, జిట్టా చంద్రకాంత్, కోనేటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను నారాయణపురంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో సూరపల్లి శివాజీ, వంగరి రఘు, సూరపల్లి వెంక టేశం, సంగిశెట్టి తిరుమలేష, దోర్నాల అంజయ్య, మేకని రామకృష్ణ, మాజీ సర్పంచు నర్సింహా, వెంకటేశం, జనార్దన్, లక్ష్మీనారాయణ, విడం సాయి, కిషోర్, కృష్ణ, గణేష్, రాజు, నవీన్, సత్యనారాయణ, రాజు, అంజయ్య, సందీప్ తదితరులున్నారు.

## రైతులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల వ్యాప్తంగా 490 మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కింద రూ.2.33 కోట్ల రుణాలను మాఫీ చేసిందని సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి అన్నారు. నారాయణపురంలోని సహకార సంఘంలో మహాజన సభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ అవసరాల కోసం బ్యాంకుల నుంచి రుణాలను తీసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు బొఉడ్డపల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య, చెరుకుపల్లి నరసింహా, గడ్డం పాపమ్మ, సిఇఒ శేఖర్, శంకర్, వెంకటేశం,యాదయ్య, రవి, రైతులు తదితరులున్నారు.

## గరిడేపల్లిలో ఘనంగా స్వచ్ఛతాహి వారోత్సవాలు

*గరిడేపల్లి, సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త*



మండలంలో స్వచ్ఛతాహి వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వనజ తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎంపిడివో కార్యాలయంలో బుధవారం స్వచ్ఛతాహి వారోత్సవాల సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్నిగ్రామాల్లో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిడివో కార్యాలయంలో రేగులగడ్డ తండ సర్పంచు వెంకటేశ్వర్లు, అప్పన్నపేట ఎంపిటిసి ఇసాక్‌లు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపిఓ సురేష్, మొయినొద్దీన్ పంచాయతీ కార్యదర్శి సురేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, రావుల వెంకన్నగౌడ్, సుదిరెడ్డి నర్సిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, శాంత, రమణ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దగ్ధం

*మర్రిగూడ,27సెప్టెంబర్,(ప్రభాతవార్త):*



మహిళా రిజర్వేషన్ బిల్లులో 90 శాతం బిసి ,ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ మహిళలకు ఉప కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని చౌరస్తావద్ద మహిళా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మ దహనం చేసి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో 90శాతం బిసి ,ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ మహిళలకు ఉప కోటా కేటాయించకపోతే వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గిరి మహాజ్ మాట్లాడుతూ33శాతం 33శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు పూర్తిగా అగ్రవర్ణ మహిళా బిల్లు అని అభివర్ణించారు. ఈ బిల్లుద్వారా అగ్రకుల మహిళలే అసెంబ్లీలోకి ప్రవేశిస్తారని అన్నారు. ఈ బిల్లును ధర్మసమాజ్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు.వెంటనే బిల్లును సవరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌పి మండల కో మండల ప్రచార కమిటీ నాయకులు లక్ష్మణ్ మహారాజ్, భిక్షం మహారాజ్, గిరిమహారాజ్, సిపిఎం మండల కార్యదర్శి యాదయ్య ,వెంకటయ్య, శివ,గణేష్, వంశి, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులందరూ ఈ కెవైసీ చేయించుకోవాలి

**చిట్యాల, సెప్టెంబర్ 27,ప్రభాతవార్త:** రేషన్ కార్డుదారులందరూ ప్రభుత్వం సూచనల మేరకు అందరూ ఈ కెవైసి చేయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 1వ రేషన్ దుకాణాన్ని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు డిఎం నాగేశ్వర్‌రావులతో కలిసి తనిఖీ చేశారు.ప్రతి డీలరు ఈనెల 30 తేది వరకు అన్ని ప్రభుత్వ చౌకధరల దుకాణాలు తెరచి ఉంచాలని డీలర్లను ఆదేశించారు. తెరచి ఉంచని డీలర్లపైచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శం

**ప్రభాతవార్త సూర్యాపేట :** ఉద్యమకారుడిగా ప్రజాస్వామికవాదిగా పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడిగా పేరొందిన కొండా లక్ష్మణ్‌బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం లక్ష్మణ్‌బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల సాధనకు సహకార రంగాల పటిష్టతకు బాపూజీ కృషి చేశారన్నారు. బహుజన నేతగా నేతన్నలైన పద్మశాలీలను సంఘటితం చేశారన్నారు. తెలంగాణకై తన మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. బాపూజీ జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరు పెట్టి ప్రభుత్వం గౌరవించిందన్నారు. చేనేత రంగంలో ప్రతిభావంతులైన కళాకారులకు ఆయన పేరుతో అవార్డులు అందచేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో బాపూజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

ఎస్ . వెంకనరటావు, అడిషనల్ కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ పెరుమాల్ల అన్నపూర్ణ, జడ్పిటిసి బిక్షం, నాయకులు పుట్ట కిషోర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**- పర్యాటక దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలి**

**- ప్రభుత్వ విఫ్ సునీతామహేందర్‌రెడ్డి**



**భువనగిరి, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పర్యాటక శాఖ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో పర్యాటక కేంద్రమైనటువంటి జిల్లా కేంద్రంలోని భువనగిరి ఖిల్లా వద్ద ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ప్రభుత్వ విఫ్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. పర్యాటక దినోత్సవాన్ని ఒక పండుగలాగా చేసుకోవాలని, తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అద్భుతమైనటువంటి కట్టడాలు, వింతలు, విశేషాలు కలిగినటువంటి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంలో అభివృద్ధి పరచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, దీనిలో ప్రజలందరూ కూడా భాగస్వాములు కావాలని, ఈ యొక్క పర్యాటక కేంద్రాలు ప్రజలందరికి తెలిసే విధంగా ఈ యొక్క పర్యాటక దినోత్సవాన్ని జరుపుతున్నామని, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పర్యాటక కేంద్రాలను అభివృద్ధి పరిచి జిల్లాకు పరిచయం జిల్లాలో అద్భుతమైనటువంటి మత్స్యగిరిలక్ష్మీనరసింహాస్వామి దేవాలయం రాచకొండ ప్రాంతం కొలనుపాక జైన్ మందిరం, అదేవిధంగా తెలంగాణ తిరుపతిగా ఉన్నటువంటి యాదగిరిగుట్టను అత్యంత శిల్పకళా ఉట్టిపడే విధంగా తెలంగాణ ప్రభుత్వం రూ.1300 కోట్లతో నిర్మాణం పర్యాటక కేంద్రంగా, పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడం జరిగిందని, బస్వాపూర్ రిజర్వాయర్‌ను 200ల ఎకరాలలో బృందావన్ గార్డెన్‌ను ఏర్పాటు చేసే విధంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో యక్షగాని వారిచే క్లాసికల్ డ్యాన్స్ ను ప్రదర్శన నిర్వహించారు. సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రదర్శనలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ కాంపిటీషన్‌లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్య అతిథి చేతులమీదుగా బహుమతులు, సర్టిఫికేట్లు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి కే.ధనంజనేయులు, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, ఆర్డీవో కార్యాలయ ఏవో మందాడి ఉపేందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు వెంకట్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ భగత్ రమేష్‌రాజ్, ఏజీఎం జంగయ్య, వినోద్ సిబ్బంది, మురళి, సైదులు, జయ శ్రీనివాస్, రేణుక, కైసర్ అభినవ్‌రెడ్డి, పాఠశాల విద్యార్థులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీ రాజనీతిజ్ఞుడు తెలంగాణ ఉద్యమకారుడు : కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి



**భువనగిరి, ప్రభాతవార్త :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాజనీతిజ్ఞుడుగా విశేష కీర్తి సాధించారని జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మన్ బాపూజీ 108 జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాపూజీని కొనియాడుతూ .. ప్రజా ఉద్యమాలతో ఆయన జీవితం ముడిపడి ఉందని, తెలంగాణ రైతాంగ పోరాటం, స్వాతంత్ర్యోద్యమం, చేనేత, సహకారోద్యమాలలో పాల్గొన్నారని, గొప్ప రాజ నీతిజ్ఞుడుగా విశేష కీర్తి సాధించారని అన్నారు. జయంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, బీసీ జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహా, సామాజిక కార్యకర్త కడారి వెంకేటష్, పద్మశాలి పట్టణ అధ్యక్షుడు బింగి భిక్షపతి, పట్టణ అధ్యక్షుడు ఎర్రగుంట వెంకటేశం, పద్మశాలి యువజన సంఘం ప్రతినిధి మిర్యాల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు సిద్దుల పద్మ, కార్యదర్శి కొంగరి రవీందర్, కోశాధికారి బింగి రాములు, ఉపాధ్యక్షులు అల్లి బాలలింగం, చిట్టివోలు శ్రీదర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు చుంచు నాగభూషణం, దుబ్బ రామకృష్ణ మాదిగ, అధికారులు పాల్గొన్నారు.

# తుది ఓటర్ జాబితా పకడ్బందీగా రూపొందించాలి

**- ఎల్రక్టోరల్ అబ్జర్వర్ కే.నిర్మల**



**భువనగిరి, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏఆర్‌వో, ఏఈఆర్‌వోలతో ఆమె సమావేశమై ఓటరు నమోదు, తొలగింపులు, మార్పులు చేర్పులు ధరఖాస్తులను మండలాల వారీగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమ మాట్లాడుతూ .. ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా కీలకమని, అలాంటి ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిందరికి ఓటు హక్కు కల్పించాలని, ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని రిజిష్టర్‌లను పకడ్బందీగా నిర్వహించాలని, చనిపోయిన వారికి ధరఖాస్తులకు సంబంధించి ఫిర్యాదులను ఆస్కారం లేకుండా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ .. ఫామ్ 6,7,8 ధరఖాస్తులకు సంబంధించి మిగిలిన ధరఖాస్తులను వంద శాతం ఈ రోజు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరఖాస్తులకు సంబంధించి ప్రతి ధరఖాస్తులకు ఒక ఫోల్డర్ ఫైల్ ఏర్పాటు చేశామని, ధరఖాస్తుల విచారణ కూడా డిటైల్డ్‌గా చేయడం జరుగుతున్నదని, ఓటు నమోదు, మార్పులు, చేర్పులపై బూత్ లెవెల్ అధికారులు ఏ రోజు ఏ ఇంటికి వెళ్ళారు అనేది కూడా పరిశీలించుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ధరఖాస్తులపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా సులభంగా పరిష్కరించేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. తుది ఓటరు జాబితాకు ఎలాంటి పొరపాట్లు లేకుండా తిరిగి పరిశీలించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరిండెంటెండ్ నాగేశ్వరాచారి, తహసిల్దార్‌లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై ఎన్నికల సంఘం నిఘా



**ప్రభాతవార్త సూర్యాపేట :** ఎన్నికల సంఘం డిజిటల్ లావాదేవీలపై ప్రత్యేక నిఘా వుంచిందని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా ఇంటలిజెన్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇంటలిజెన్స్ కమిటీ నిబద్ధతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల్లో మద్యం, విలువైన వస్తువుల పంపిణీని నిరోధించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు ప్రలోభాలకు గురికాకుండా నగదు లావాదేవీలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బ్యాంకుల్లో పదిలక్షలకు పైగా జరిగిన లావాదేవీలను ఐటి శాఖకు ప్రతి రోజు అందచేయాలన్నారు. అంతర్‌రాష్ట్రీయ చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచాలన్నారు. అక్రమంగా నగదు, మద్యాన్ని తరలిస్తే పసిగట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం అమ్మకాల్లో భాగంగా మూడు నెలల నివేదికలను అందించాలన్నారు. ప్రతి వారం మద్యం విక్రయాల వివరాలు తెలియచేయాలన్నారు. ఎన్నికల సమయంలో జిఎస్‌టి బృందాలు విస్తబ్రుృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రాజేంద్రప్రసాద్, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, అడిషనల్ ఎస్‌పి నాగేశ్వర్‌రావు, ఆర్టీఒ వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ అధికారి అనిత, ఇన్‌కంటాక్స్ అధికారి ప్రకాష్‌శర్మ, ఎల్‌డిఎం చింతల బాపూజీ, సిటిఒ యాదగిరి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.